పుస్తకమాల - 2



## శ్రీ సోమేపల్లి సోమయ్య

**1927 - 1995**

శ్రీ సోమయ్య 1944 నుండి రాష్ట్రీయ స్వయంసేవక సంఘంలో పూర్తి సమయ కార్యకర్తగా పనిచేయడం ప్రారంభించారు. 1959 నుండి 1989 వరకు 30 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రచారక్‌గా రాష్ట్రమంతటా అనేక జాతీయవాద సంస్థలను బలోపేతం చేశారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్య, వైద్యపరంగా వెనుకబడిన బహుజనుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా 1989 నుండి 1995 వరకు ఒరిస్సాతో సహా దక్షిణాది రాష్ట్రాలలో సేవాకార్యక్రమాల అభివృద్ధికి బలమైన పునాదులు వేశారు. 1977లో దివిసీమ ఉప్పెన సందర్భంగా బాధితులకు ఆర్.ఎస్.ఎస్. అనేకరకాల సేవలందింటంలో శ్రీ సోమయ్యగారి మార్గదర్శనం విశేషమైంది. 1995లో కేరళలో రైలెక్కుతూ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు.

శ్రీ సోమయ్యగారి జ్ఞాపకార్థం ఏర్పడిందే **శ్రీ సోమేపల్లి సోమయ్య స్మారక సేవా అధ్యయన సంస్థ.** ఈ సంస్థ ప్రతి సంవత్సరం 40 మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తోంది. పాలమూరు కరువు బాధితులకు, ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుల చేతివృత్తి నిపుణులకు ఆర్థిక సహాయం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిబిరాలు, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తూ సమాజంలో సహాయం కాలవసినవారికి శక్తిమేరకు చేయూతనిస్తున్నది.

# యానాదుల సామాజిక ఆర్థిక పరిస్థితులు

# ప్రగతికి సవాళ్లు - పరిష్కారాలు



శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య



**శ్రీ సోమేపల్లి సోమయ్య స్మారక సేవా అధ్యయన సంస్థ**

ఆంధ్రప్రదేశ్

# యానాదుల సామాజిక ఆర్థిక పరిస్థితులు

## ప్రగతికి సవాళ్లు - పరిష్కారాలు

సంకలన కర్త: ***డా॥ పి. శివరామకృష్ణ,*** *యం.ఎ., పి. హెచ్.డి*

**శ్రీ సోమేపల్లి సోమయ్య స్మారక సేవా అధ్యయన సంస్థ**

**ఆంధ్రప్రదేశ్**

# యానాదుల సామాజిక ఆర్థిక పరిస్థితులు
# ప్రగతికి సవాళ్ళు - పరిష్కారాలు


సంకలన కర్త : **డా॥పి.శివరామకృష్ణ**

ప్రతులు : 1000

ముద్రణ : **20 ఫిబ్రవరి 2014**

ప్రచురణ : **శ్రీ సోమేపల్లి సోమయ్య స్మారక సేవా అధ్యయన సంస్థ ,**
**ఆంధ్రప్రదేశ్, రిజిష్టర్ నెం.373/2005**
**3-2-106, నింబోలి అడ్డా, కాచిగూడ**
**హైదరాబాద్ - 500 025**
**దూరవాణి : 040-**

ప్రతులకు : **సాహిత్యనికేతన్**
3-4-852, కేశవనిలయం,
బర్కత్‌పురా, హైదరాబాద్ - 27
దూరవాణి : 040-27563236

**సాహిత్యనికేతన్**
ఏలూరురోడ్, గవర్నరుపేట,
విజయవాడ - 520 002
దూరవాణి : 0866-6667421

**వెల : రూ. 40/-**

భాగ్యనగర్

8.2.2014

# ముందుమాట

భారత రాజ్యాంగము గుర్తించిన ఆంధ్రప్రదేశ్‌లోని 35 గిరిజన తెగలలో యానాదులు ఒకరు. గిరిజనుల్లో అత్యంత వెనుకబడిన పి.టి.జి.లతో సమానంగా యానాదులు కూడా బాగా వెనుకబడే ఉన్నారు. ఆదిమ తెగలైన యానాదులు నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం, గుంటూరు, కడప జిల్లాల్లో ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. శ్రీశైలం అడవులలో నివసించే చెంచులు యానాదులు ఒకే తెగకు చెందినవారనేది కొందరు శాస్త్రవేత్తల అభిప్రాయం. యానాదులు అత్యధికంగా నెల్లూరు జిల్లాలో ఉన్నారు.

1962లో యానాదుల జీవనంపై ఆంగ్లంలో శ్రీ రాఘవయ్యగారు ఒక గ్రంథాన్ని వ్రాశారు. ఇప్పటికీ ఆ గ్రంథమే యానాదుల విషయమై ప్రామాణిక గ్రంథం. ఇదే గ్రంథం 1974లో తెలుగులో అనువదింపబడింది. ఈ 51 సంవత్సరాల్లో సామాజిక జీవనంలో యానాదుల జీవన సరళిలో అనేక మార్పులు వచ్చాయి. అభివృద్ధి ఫలాలు కొంతమేరకు వారికందాయి. కొద్దిమంది విద్యను పొంది ఉన్నత ఉద్యోగస్తులయ్యారు. వివిధ యానాది అభివృద్ధి సంఘాలవల్ల ఒక నాయకత్వం ఏర్పడింది. అయితే ఆశించిన మేరకు యానాదులలో అభివృద్ధి జరగలేదు.

యానాదులు ఎవరు? పరంపరాగతంగా వారి జీవనశైలి వారి ప్రవృత్తి ఏమిటి? వారి జీవనశైలిలోని ప్రత్యేకతలను విశిష్టతలను కాపాడుకుంటూనే మారుతున్న సామాజిక పరిస్థితులకనుగుణంగా యానాదుల ప్రగతికి చేయవలసిన ప్రయత్నాలు వారి ముందున్న సవాళ్ళు. వీటిని వివరించడమే ఈ పుస్తక లక్ష్యం.

శతాబ్దాలుగా అభివృద్ధి చెందిన ప్రజల మధ్య జీవిస్తూ నేటికీ కూడా అన్ని విధాల వెనుకబడిన యానాదుల జీవన పరిస్థితులను ప్రజలముందు ఉంచడం కోసం శ్రీ సోమేపల్లి సోమయ్య స్మారక సేవా అధ్యయన సంస్థ ఈ పుస్తకాన్ని

విడుదల చేస్తున్నది. స్వామివివేకానందుని 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా 20 అక్టోబర్ 2013న నెల్లూరులో యానాది యువజన సమ్మేళనం నిర్వహింపబడింది. సమ్మేళనానంతరం యానాదుల అభివృద్ధికోసం అవసరమైన సమాచారాన్ని అందివ్వడంలో భాగంగా ఈ పుస్తకం విడుదల చేయబడుతున్నది. అనేకమంది సామాజిక కార్యకర్తలు వారిచ్చిన విలువైన సమాచారాన్ని క్రోఢీకరించి తక్కువ సమయంలో ఈ పుస్తకాన్ని మీ ముందుంచటంలో విశేష కృషి చేసిన డా॥పి.శివరామకృష్ణ గారికి ప్రత్యేక ధన్యవాదములు. ఈ పుస్తకం తయారీలో తుది మెరుగులు దిద్దడంలో సహకరించిన అనేకమందికి కృతజ్ఞతలు.

యానాదుల స్థితిగతులను తెలుసుకుని వారి అభివృద్ధికి కృషిచేయాలనే వ్యక్తులకు, సంస్థలకు ఈ పుస్తకం కొంతమేరకు ఉపయోగపడగలదు. ఈ దిశలో మరింత విశేషమైన అధ్యయనం చేయవలసి ఉంది. యానాదుల జీవనశైలిపై అధ్యయనం, వారి ప్రగతికై సహకారం వీటికొరకు అనేకమంది సామాజిక కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని శ్రీ సోమేపల్లి సోమయ్య స్మారక సేవా అధ్యయన సంస్థ ఈ పుస్తకం విడుదల సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది.

**- ప్రకాశకులు**

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. యానాదుల పుట్టు - పూర్వోత్తరాలు - జీవనశైలి | - | 8 |
| మతాచారాలు - సంస్కృతి | | |
| అంగెడు బియ్యం - తంగెడు కట్టె | | |
| 2. యానాదుల జీవన చక్రం | - | 32 |
| 3. యానాదులను బానిసలుగా మార్చిన చరిత్ర | - | 35 |
| 4. యానాదులకై కృషిచేసిన వ్యక్తులు-సంస్థలు | - | 43 |
| 5. యానాదులు - ఆరోగ్యం | - | 48 |
| 6. యానాదులు - విద్య | - | 52 |
| 7. యానాదులకోసం పనిచేస్తున్న సంస్థలు, నాయకులు | - | 54 |
| 8. సమగ్రాభివృద్ధికి చేపట్టవలసిన విధానాలు - కార్యక్రమాలు | - | 55 |
| 9. యానాది ఐ.టి.డి.ఎ. కార్యకలాపాలు - పథకాలు | - | 61 |
| 10. జిల్లా, మండలంవారీగా యానాదుల ప్రస్తుత జనాభా | - | 68 |
| 11. ఇతర పట్టికలు | - | 71 |

# యానాదుల ఉనికి - అభివృద్ధి

సముద్రం కయ్యలలో– చెరువుల ఒడ్డున చిన్న చేపలను పట్టుకుంటూ, అటవీఫలసాయం పోగుచేసుకుంటూ – తప్పనిసరి అయినపుడు మాత్రమే కూలికిపోయే స్వేచ్ఛాజీవులు యానాదులు. తిరుపతి వెంకన్న, వారి అల్లుడు పెంచలకోన నరసింహుడు వారి ఇష్టదైవాలు. సుబ్బారాయుడిని (నాగసర్పము) కొలవని యానాది ఉండడు. యానాది భాగోతం గ్రామప్రాంతాలలో ప్రసిద్ధి. యానాదుల దాంపత్యం – తగవులు తీర్చుకునే విధానాలు ప్రత్యేకమైనవి.

అడవులలో గిరిజనులు, సముద్రంలో మత్స్యకారులు – బీడుభూములలో పశువుల కాపరులుగా విశాలభూభాగంలో ఆహారం సేకరించుకునే ఈ జాతులు, తెగలను ఇళ్ళకాలనీలో ఒక చోట స్థిరపరచి, భూములిచ్చి అభివృద్ధిచేయాలని ప్రభుత్వాలు పథకాలను అమలుపరచసాగాయి. ఈ పథకాలు వారికి తగినవికాక, సరిగా తగినంతకాలం అమలు చేయకపోవడం వల్ల – ఈ లోగా సహజవనరులు నశించడం – ఇతరులహస్తగతం కావడంవల్ల వారి జీవితం దుర్భరం కాసాగింది. కాలనీలు వదిలి మళ్ళీ వారు చెరువుగట్టుమీద గుడిసెలు వేసుకోవడం – పొలాలు ఆక్రమణకు గురై, వెట్టిచాకిరీ వారికి తప్పడంలేదు. చిన్నచేపలు పట్టుకోవడానికికూడా ఒకరిదయాధర్మం మీద వారు ఆధారపడవలసి వస్తున్నది.

గత సంవత్సరం డిసెంబరునెలలో ఒక యానాది బాలకార్మికుని బాల హృదయాన్ని కలచివేస్తుంది. ఆ పసివాడిని రెండువేల రూ॥లకు తల్లిదండ్రులు ఒక దాభా యజమానికి తాకట్టుపెట్టారు. అప్పటికే వారు ఆ యజమానిదగ్గర ఇరవై వేల రూ॥లు అప్పు తీసుకున్నారు. దేశమంతా పొదుపుసంఘాలు బలోపేతమౌతున్న దశలో యానాదులలో ఆ సంఘాలు అంతగా లేకపోవడం – చిన్న చిన్న అప్పులకోసం వారు వెట్టిచాకిరికీ తలవంచడం ఉపాధిహామీపనులు తగినంత లేకపోవడం – అందరికీ రేషన్‌కార్డులు లేకపోవడం పెన్షన్లు లభించకపోవడం – ఇలా సాంఘిక, ఆహార భద్రతా పథకాలు సరిగా అమలు కాకపోవడంవల్ల యానాదిజీవితం దుర్భరమౌతుంది. యానాదులందరిలోకి చల్లయానాదులు మరీ వెనుకబడి ఉన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు విఫలం కావడంతో, ఈ జాతుల సంప్రదాయ వనరులమీద హక్కులు కల్పించడమే తగిన మార్గంగా ప్రభుత్వాలు చట్టం చేయసాగాయి.

ఇపుడు అమలవుతున్న అటవీ హక్కులను గుర్తింపు చట్టం, జీవన వైవిధ్య పరిరక్షణ చట్టం, త్వరలో రానున్న తీరమంత ఆ మత్స్యకారుల హక్కుల గుర్తింపుచట్టం ఇటువంటివి. సాంఘిక, ఆహారభద్రతాపథకాల అమలుతోపాటు ఈ చట్టా అమలుకోసం గట్టిగా కృషిచేయాలి. యానాదులకు తెలిసిన మందులు, వాటికి కావలసిన వనరులు జీవవైవిధ్యచట్టంక్రింద గుర్తించే అవకాశం ఉంది. కేరళలో కానితెగవారి మందును జీవనిగా అమ్ముతూ – ఆతెగ వారికి లాభాల్లో వాటా ఇస్తునారు. ఇప్పుడు చిన్నచేపల పెంపకంమీద ప్రభుత్వం శ్రద్ధ పెరిగింది. యానాదులను ఇందులో భాగస్వాములను చేయాలి. చెన్నైయ్‌లో పాములవిషం తీయడంలో ఇరులతెగవారికి శిక్షణ ఇస్తున్నారు. అటువంటి శిక్షణ యానాదులకు అవసరం. యానాదుల సంప్రదాయ విజ్ఞానాన్ని గుర్తించవలసిన బాధ్యత మనందరిదీ. మన అండదండలతో అభివృద్ధికావడం యానాదులకు అవసరం.

3722 గ్రామాలలో మంచియానాదులు, అడవి యానాదులు, పాకియానాదులు, చల్లయానాదులుగా నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో 166 మండలాలలోగల వీరి జనాభా 4,62,167. వీరికోసం యానాది గిరిజనాభివృద్ధి సంస్థ ఏర్పాటైంది.

రెండుదశాబ్దాల ముందే ఏర్పడిన చెంచు గిరిజనాభివృద్ధి సంస్థ తరహాలో ఈ సంస్థను తీర్చిదిద్దవలసి ఉన్నది. చెంచుసంస్థకు గిరిజన సంక్షేమశాఖ కమీషనర్ అధ్యక్షుడు. 14 మంది చెంచులు ఈ సంస్థ పాలకవర్గంలో సభ్యులు, ఆరునెలలకోసారి ఈ పాలకవర్గం సమావేశాలు జరుగుతాయి. ఉపాధిహామీ, పొదుపుపథకాలు ఈ సంస్థ ద్వారానే అమలు జరుగుతాయి. గిరిజనాభివృద్ధిసంస్థలో పనులు చేయించుకోవడానికి ప్రతి గ్రామంలో గ్రామగిరిజనాభివృద్ధి సంస్థలున్నాయి (వి.టి.డి.ఎ). ప్రతి జిల్లాలో గిరిజనాభివృద్ధి సంస్థ తరపున పనిచేసే చెంచుఅధికారి ఉన్నాడు. చదువుకున్న యానాదులు చైతన్యవంతులై ఈ వివరాలు తెలుసుకొని అటు ప్రభుత్వం–ఇటు తమ సమాజంలో మార్పుకోసం కృషిచేయాలి. చట్టాలు, సాంఘిక భద్రతలకు పథకాల అమలు – వారి సమాజంలో మార్పు సమన్వయంతో సాధించుకోవడానికి, అందరు వయోజనులను ఓటర్లుగా నమోదు చేసుకొని, సంఘటిత శక్తితో పనిచేయడం యానాదుల మనుగడకు అత్యవసరం.

**డా॥ పి.శివరామకృష్ణ,** సంకలన కర్త

# 1. యానాది జీవితం

"అందగ రానటువంటి సుఖంబుల కళ్ళు చాచదు మా కులము పొందగ రానటువంటి ఫలంబుకు పొక్కదు సొక్కదు మా కులము" "ఆకలిదప్పుల కలమటచెందే ఆదికులం యానాదికులం చెంతకు వదలని పొండనికసిరిన అండబాయనిది మా కులము"

## యానాదుల పుట్టిల్లు

శ్రీశైలం ప్రాజెక్టుస్థలంనుండి రాయలసీమద్వారా శ్రీ వేంకటేశ్వర్ల నివాసమైన తిరుపతివరకు అడ్డంగా గీత గీచినట్లయితే ఏర్పడ్డ దేశమే యానాదుల అనాది ఉనికి.

నీటి సమృద్ధి నోచుకోని ప్రదేశము నీటికాకులవలె మునకల వేయుచుండు యానాదులకు బొత్తిగా గిట్టని భూమి. అందుకనే పొన్నేరునది మందగమనంలో సంచరించే చెంగల్పట్టు జిల్లాలోను, పెన్నేరు ప్రయాణించే నెల్లూరుజిల్లాలోను, కృష్ణ ప్రవహించే కృష్ణ, గుంటూరుజిల్లాలోను, యానాదులు కుప్పలుకుప్పలుగా కనపడుతుంటారు. తూర్పు కనుమలకు అవతల కడప, కర్నూలుజిల్లాల్లోకూడ కావలి కాసి జీవించే యానాదులు ఉన్నారుకాని, వారిసంఖ్య అత్యల్పం. చిత్తూరుజిల్లా, యానాదుల కులదైవమైన ఏడుకొండలవాని రాజధాని కాబట్టి, అచ్చటకూడ ఊరూర వీరు దర్శనమిస్తూనే ఉంటారు.

## యానాదులు - ఉపకులాలు

యానాదులను 4 రకాలుగా విభజించారు. విభజించబడిన వ్యక్తులను బట్టి జీవనశైలి-వృత్తులు ఆచారాలు అలవాట్లు కుటుంబ వ్యవస్థ-మతాచారాలు ఆధారపడి వున్నాయి.

1. చల్లా యానాదులు వారి వృత్తి (1) శుభ, అశుభకార్యములులో భోజనం తిన్న ఆకులు ఎతి పారేయడం శుభ్రం చేయడం

2. ఎలుకలు, పక్షులు, వేటాడి వాటి ఆహారం తినడం

3. చేపలు చిన్న చిన్న కాలువలో పట్టి అమ్ముకోవడం

4. పాకీ యానాదులు :- 1) స్మశానాల్లో పడేసిన వస్తువులు ఏరుకోవడం

2) చెత్తకుండీల్లోని విస్తళ్ళ నుండి ఆహారం సేకరించడం

వీరి వృత్తులు, వ్యవహారశైలి చల్లా యానాదులను పోలి వుంటాయి.

3) మంచి యానాదులు :- 1) వ్యవసాయ కూలీలుగా, వెళ్ళడం

2) కట్టెలు కొట్టడం, పైరులో కలుపు తీయడం, నారు వేయడం

3) పశువులు, గొర్రెలు మేపడం

4) రెడ్డి యానాదులు :- 1) పొలం కలిగి ఉండి వ్యవసాయం చేసుకొనడం

2) భూస్వాముల వద్ద కాపలాగా తల మనుషులుగా ఉండటం

3) కొంతమంది ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేయడం

వీరి జీవనశైలి సమాజంలోని ఇతర వర్గాలకు దగ్గరగా వుంటుంది.

ఆచారములు :- చల్లా యానాదులు, పాకియానాదులు పెద్దగా ఆచారాలు పాటించరు. మంచి యానాదులు, రెడ్డి యానాదులు హిందూ వ్యవహార ఆచారములు కలిగి ఉంటారు.

**అలవాట్లు - సాధారణ జీవితం**

1891 జనాభా లెక్కింపులో యానాదుల ఉపకులాలు 89 అని నిర్ణయించబడినప్పటికి, మామూలుగా అందరికి పరిచయమైనవి మంచి, చల్ల అనే రెండు రకాలే. వృత్తినిబట్టి ఆహారాన్నిబట్టి కప్పల యానాదులని, మిగిలిన ఆహారం సేకరించుకునే వారిని చల్లయానాదులని, రెడ్డయిండ్లలో వంటచేయు అర్హత కలిగినందున రెడ్డియానాదులని, అడవుల్లో నివసించుండువారు అడివియానాదులని, పిలుచుట కలదు.

**భూమంచి రెడ్డి యానాదులు :** ఎలుకకలుగుల్లో ఎలుక దాచిన ధాన్యాన్ని, యానాదులు కత్తులతో తవ్వితీసి, ఆ ధాన్యాన్ని వాడుకొని పొట్టపోసుకొని కాలం గడుపుతారు. తొలకరిలో యానాదులు పుట్టలుగప్పి ఉసిళ్ళు పడతారు. భూమిపై దున్ని పుట్టల్లో, పుట్లు – పుట్లు ఉసిళ్ళు పట్టి, అవి ధాన్యానికి అమ్ముకుంటారు. రెండువిధాల భూమినుండి ధాన్యాన్ని సంపాదించే విధానాన్నిబట్టి ప్రజల్లో యానాదులకు "భూ మంచి రెడ్డి" యని తలంపుగలదు.

చల్లయానాదులు చెమటపట్టే పనులను మానుకొని బజార్లఅంచులలో ఆలుమగలు ఒరుసుకొంటూ, దేనినో పోగొట్టుకొన్న వారివలె నేలను పరిశీలించుతూ ఏదైన మారని అణో లేక పావలానాణెమో కంటపడినపుడు, తాతల కాలంనాటి కాణాచిని తవ్వితీసినంత సంతోషంతో పులకాంకితులు అవుతుంటారు. పీల్చి పారవేసిన బీడిముక్కలో, రంగుపూసలో, పగులకుండా పారవేయబడిన గాజులో కండ్లపడ్డప్పుడు వారి సంతోషానికి మేరవుండదు. ఇరవై, ముప్పై సంవత్సరాల క్రిందటివరకు నీలిఆకును ఇనుపతొట్లలో ఉడకబెట్టి సారాన్ని రాతితొట్లలోకి దింపి, కొయ్యతెడ్లతో చిలికి నీలిమందుపెళ్ళలను అద్దకపు వ్యాపారాలకు అందజేసినది చల్ల యానాదులేనని మనం మరువకూడదు. ఇప్పటికి అరచేతి తోలు మాడిపొయ్యేటట్లు జీడిమామిడి పప్పును పగులగొట్టే చీకాకుపని చేసేది ఈ యానాదులే. ఇక ఐదారుమైళ్ల దూరాన్నుండి కట్టెలమోపులను నఖశిఖపర్యంతం కాలువలు కట్టేట్లుపోసే చెమటకు, అలసటకు ఓర్చుకోగలిగిన దిట్టరులు ఈ యానాదులే!

ఇక కట్టెలదొడ్లలో గొడ్డలితో పేళ్ళను చీల్చడములో కాని, లావైన వెదురు మోపులను శ్రీకాకుళం జాతాపులవలె, విశాఖపట్టణం సవరలవలె ఆమడదూరమైన సరే అడివినుండి అతి చులకనగా దాటవేయడంలో కాని, యానాదికి తరువాతనే యితరులు. ఇన్ని కష్టమైన పనులను యానాది సమర్థతతో అవలీలగా చేస్తున్నప్పుడు వడ్డెవారివలె మట్టిపనులు చేయలేదని, మాలవారివలె ధైర్యంగా మడవలను కట్టలేరని, ఎరుకలవారివలె అన్నపానాదులను వదలి దినాలు నెలలు రస్తాలమీద, అడవులఅంచుల్లో గాడిదల సహవాసంతో నడువలేరని, దొమ్మరుల(ద్రిమ్మరులు) వలె పందుల మందలలో మసలలేరని, యానాదులను కించపరచడం న్యాయం కాదు.

'చల్ల' యానాదులకున్న హృదయ నైర్మల్యము 'మంచి' యానాదులకు ఇప్పట్లో లేదు. చల్లయానాది బాలబాలికలను బళ్లకు, ప్రభుత్వ ఉచితభోజనవసతి గృహములకు రప్పించుట ఇంకను కష్టంగానే ఉన్నది.

## యానాది గుడిసె

"కోటులు రానీ కోటులు పోనీ - మాటను తప్పదు మా కులము
ఏటి వెల్లువల కెన్నిటికైనను - చేటును జెందదు మా గృహము"

రోకలి ఆడుటకు వీలుపడని కప్పుల కురచదనము, వ్యాధిరట్టుకు ఉపకరించినా, సంసారగుట్టును కాపాడలేని క్రిక్కిరిసిన గొలుసుకట్టడములు, మామ కోడలు ఒకే ఇంటికప్పుకింద నిద్రించకూడదనే ఆచారమున్నందున, కొడుక్కు కోడలిని కట్టుబెట్టిననాడే మరొక చిన్న గుడిసెను సమీపంలో కట్టుకుంటాడు.

## యానాదుల అభిరుచులు

తాటిబరికలు యానాది వంటచెరుకు. చుండుకాయలభస్మము- టపాసులను కొనలేని యానాది సంతానానికి రవలు చిమ్మే బాణాసంచా; తాటి ముదురుఆకులు అతని ఇంటికి పూరికప్పు; లేతరేకలు కంచాలు, తాటివేళ్ళ తేగలు, బురగుంజు మధురతరమైన తినుబండారము. వేటాడిన చేపలు, కుందేళ్ళు, ఎలుకలు, తాబేళ్ళు, ఉడుతలు మొదలగునవి తెచ్చుకున్నప్పుడు గుండెకాయలు, చెవులు, కాళ్ళు కాల్చి, పిల్లలకు తినేందుకు చిరుతిండిగా పెడతారు.

ఎర్రని నల్లపూసలపేర్లు మెడనిండ వ్రేలాడుతుంటాయి. మామూలు జనమంతా ఎర్రని కుంకుమబొట్లు నొసట పెట్టుకుంటే, చల్లాయానాది స్త్రీలు ఊదా, నల్ల, ఆకుపచ్చ బొట్లంటే మోజు కనపరుస్తారు.

## ఇతరుల తరంగాని పనులు

నలభై యాభై అడుగుల పొడవైన ఎలుక కలుగుల త్రవ్వకము, విషసర్పాలను పట్టుకొని కర్రగాయాలు ఏర్పడకుండ విక్రయయోగ్యంగా ఉండేటట్లు తోలుతీయడము, బొక్కల్లో అంటకరుచుకొని ఉన్న ఉడుములను జాడదీసి మోకాళ్ళబిట్టుతో వెలుపలికి లాగడము, మైకాగనుల సొరంగాలలో బొక్కలు కొట్టి డైనమైట్ తునకలను అందులో బిగించి బండలను పగులగొట్టుటకై వత్తులను వెలిగించి అవి పేలేలోపలనే సురక్షితమైన గనికనుమల పక్కలకో, నిచ్చెనలపైన

గనుల వెలుపలికో చావుపేరెముతో పరుగెత్తడము, శిఖరాగ్రములనుండి వందలకొలది అడుగుల దిగువకు మోకాలుమీద మెలకువగా దిగి తేనెపెరలను క్రింద రాలిపోకుండ కుడిచేతితో చెక్కి, ఎడమచేతిలోని పంజులతో తేనెటీగలను తోలి, పెళ్ళలు దిగువ పడకుండ బుట్టలోకి పట్టుకొని పైకి మోకుబటువుమీదనే ఎక్కి పోవడము, యానాదులు చేసే ఈ పనులు ఇతరుల తరంకావు.

నెల్లూరుజిల్లాలోని రావూరు తాలూకా యొక్క అన్ని అభ్రకపు గనులలోని మైకాచారల పొయ్యే పోకడను కనుగొనే తెలివితేటలు అక్కటి యానాదులకే కలవు. ఇప్పటికీ ఈ ప్రాంతపు యానాదులకు భుజాన గొడ్డలి, చేత గొరసకత్తి ఎడబాయని ఆయుధాలు. వస్తువులను పారద్రోలుటకు శ్రేష్ఠమైన జీవనోపాయాలు, బాతుల గుంపులను వెంటబెట్టుకొని ఎండనక, వానఅనక వందలకొలది మైళ్ళ కోస్తాగ్రామాల ప్రయాణాలు చేస్తుండే యానాదుల ఓర్పు, కాయకష్టము మెచ్చుకోతగినవి. మొగిలి, తాటి, ఈత ఆకులతోను సన్నని తుంగతోను నాణ్యమైన చాపలను నేయడం యానాదులకు ఉగ్గుపాలతో నేర్పిన విద్య. నెల్లూరు యానాది యువతులు అనేకరకాల రంగుల గళ్లతో నేసే చిరిచాపలకు హైదరాబాదు నుండి ఢిల్లీ వరకు అతి గిరాకి.శనగలు, బఠానాలు వేయించి పప్పు చేయడం వీరికి అతి చులకన. రిక్షాబండ్లు లాగి లేక తొక్కి పొట్టనింపుకునే ఆదాయకరమైన జీవనాన్ని గడిపే యానాదుల సంఖ్య కోస్తానగరాలలో వేలకు మించుచున్నది.

## యానాదుల నైపుణ్యం

యానాదులకు నాగులంటే భయము లేదు, భక్తిలేదు. పట్టుకున్న పాములను పాములవారికి విక్రయిస్తారు. చల్ల యానాదుల్లో చాలామంది కుర్రవాండ్లుకూడ అవలీలగా పాములను కంఠంవద్ద పంగల పుల్లతో నొక్కిపట్టి, అది కరిచేలోగా, క్షణంలో సంచిలోని బ్లేడుతో తల, మొదలు, తోకవరకు గీచి కండలను, ఎముకలను సునాయాసంగా వెలుపలికి నెట్టి, చర్మాన్ని చుట్టచుట్టి తాటాకుల బుట్టలో జారవిడిచి, ఒక కలుగునుండి మరొక కలుగుకు పరుగెత్తుతుంటారు. తాటిపులుగు, నాగుపాము, కట్లపాములకు, చర్మాలు సంపాదిస్తారు. పాములను పట్టడములో వీరు చిన్నప్పటినుండి చూపే హస్తలాఘవము మెచ్చుకోదగినది. పాములు కరచి చనిపోయిన యానాదుల సంఖ్య, ఇతరులతో పోల్చినపుడు చాలా తక్కువ.

# మతాచారాలు - సంస్కృతి

## దేవతలు - దయ్యాలు

యానాదుల ఇష్టదేవుడు, కొండ ప్రభువు ఏడుకొండలవాడు. ఆయన అగ్రపీఠము కనుపడేవరకు యానాదులు ఆయనకు మొక్కుకుంటూ ఉంగరాల వెంట్రుకలను అర్పించుకొంటూ, ఎప్పుడైనా ఒకసారి ఎగువతిరుపతికి పోయివస్తూ, అచ్చటి సంబరాలను కులంవారికి చెప్పుకుంటూ ఉంటారు. ఏటేట కోట్లధనాన్ని గుట్టుగా సంపాదించుకొనే వెంకన్నకు, ధనికుడు దరిద్రుడు ఒకటేనని యానాదికి చక్కగా తెలుసు. యానాదుల్లో వెంకయ్య పేరు అనేకులు పెట్టుకుంటారు

తిరపతి వెంకన్న బిట్రగుంటకొండ వెంకన్న, నరశింహులుకొండ నరసన్న, కోటప్పకొండ కోటన్నలతో పాటు, గ్రామానికి నట్టనడుమ ఎత్తైన అరుగుమీద కావలసినంత నీడను ప్రసాదించే వేపచెట్టు క్రింద హాయిగా తిష్టవేసుకొని కూర్చున్న మహాలక్ష్మమ్మ, ఆ సమీపంలోనే నివసించే పోలేరమ్మ మొదలగు బాధించే దేవతలను, యానాది ఒకకంట కనిపెట్టే ఉంటాడు. వీరికి కాస్త దూరంలోనే ఉండి తన పెద్దతనాన్ని రుజువుపరుచుకొనుటకై, పెద్దప్రాకారాలు, ఎత్తైన గోపురాలు, వెండికిరీటాలు, వెలగల వాహనాలు, పూజలు పునస్కారాలు, అర్చనలు అలంకారాలు, ఉత్సవాలు, ఉట్లవేడుకలతోను, అనుదిన ఆరగింపులతోను విలాసంగా కాలంగడిపే రాములవారు, తనవంటి సన్నజనానికి సులభంగా దర్శనం ఇయ్యడని సామాన్యమైన యానాది నమ్మకమైనందువల్ల ఆ వంకకు అంత హెచ్చుగా పోడు. అతనికి టెంకాయలేకుండానే ఏ వేళలోనైనా చౌకదర్శనమిచ్చే

తాటాకులచవికెలోని పోతురాజే అందుబాటులోని దేవుడు. దయ్యాలమాటవింటే యానాదికి చెడ్డభయము. అమావాస్యనాడు కప్పకావిళ్లకు పోవలసివచ్చినప్పుడు ఆరంభంలో మోటుధైర్యాన్ని కనుపరుస్తాడు కాని తీరా కుప్పను చేరగానే భూతాలు కనుపడకుండేందుకు ఆపాదమస్తకము కప్పుకొని బిఱ్ఱబిగుసుకుంటాడు.

వేటకు పొయ్యేగుంపు, అడివిదేవుడైన కాట్రాయుడికి (కాటికి అనగా అడివికి రాజు) మొక్కుకుంటారు. అడివి యానాదులు మనిషి అరిచినట్లే అరువగలరు. కొండగొఱ్ఱెలను, చారలపందులను, ముండ్లపందులను దుప్పులనుకూడా ఉచ్చులలో పట్టుకొనే శక్తి భైరయ్యకు కలదు. కాట్రాయుడు మగదేవుడు. ఆయనకు బొమ్మలు, దేవాలయాలు ఉండవు. అడివి అంతటా ఆయనే కాబట్టి, ఎక్కడ పెద్దబండ కనబడితే అక్కడే ఆయనకు పూజాపునస్కారాలు.

హనుమంతునిపైని భక్తిచేత కోతులను తినరు. భక్త హనుమంతుడనే గౌరవము, నల్లమముచ్చులను చూలాలు భార్యలకు ప్రీతిపూర్వకంగా వారు తెచ్చి అర్పించడంలో ఈషన్మాత్రముకూడా వారిని బాధించదు. ఈత తెలియనందున, వలలు కొనలేకపోయినందున సముద్రపు చేపలను తెచ్చుకొనరు.

యానాదుల ఇండ్లలో ముఖ్యంగా సోదెచెప్పేవాండ్ల నివాసములో తిరుపతి వెంకన్న పేరిట ఒకచిన్నగుడిశెను వదలిపెట్టుతారు. భార్యాభర్తలు అందులో కలిసి నిద్రించరు. దేవతలపటాలను గోడకు ఆనించి పూజలు చేస్తుంటారు. ఆ యింటికి మైల సోకకూడదని కట్టుదిట్టములను ఆచరిస్తారు. కడగపోయిన స్త్రీలుగాని, సూతకము తగిలిన మొగవారు కాని, దేవుని యింటిలోకి రాకూడదు. మామ, కోడలు, ఒకే యింటికప్పుకింద నిద్రించకూడదనే ఆంక్ష ఆచారములో ఉన్నందువల్ల కొడుక్కు కోడలిని కట్టబెట్టిన మరునాడే మరొక చిన్నగుడిశెను కట్టుకుంటారు. అన్ని శుభకార్యాలకు అభిజిత్‌లగ్నమే వారికి శరణ్యము. శ్రీరామచంద్రుని సీతాకల్యాణము, అంబుకు నీడపడని మిట్టమధ్యాహ్నమపుడు జరిగినట్లు యానాదులనమ్మకం.

## యానాదుల అల్లుడు పెంచలకోన నరసింహస్వామి

గోనుపల్లిలో పెనుశిల లక్ష్మీనరసింహస్వామి పెళ్ళికొడుకై – గోనుపల్లి గిరిజన యానాదికాలనీకి వేంచేస్తాడు. యానాదులు తమ అల్లుడు పెంచల నరసింహస్వామి తమ గూడెంకు రావడంతో గిరిజనులు వేకువఝామునే తమతమ ఇళ్ళముందు పందిళ్ళు వేస్తారు. స్వామివారికి పుట్టతేనె, ఇంజేటిగడ్డలు, సారపప్పు, పెద్దమల్లెపూలు, ఆరినార మొలతాడును అందజేస్తారు.

## యానాది భాగోతం - వినోదాలు

దసరాపండుగల్లో నెల్లూరుజిల్లా యానాదుల ఆనందానికి అడ్డు ఆపు ఉండదు. మగవారు స్త్రీలవేషాలతో కృష్ణుడు గోపికవలెను, శ్రీరాముడు సీతమ్మవలెను, పౌరాణికపాత్రలను ధరించి బజారు అంగళ్ల వద్ద, తెలిసిన యజమానుల, పురప్రముఖుల ఇండ్లవద్ద చిందులు త్రొక్కి, వస్త్రాలను తిండి గింజలను బహుమానములుగా సంపాదించుకోవడం రివాజు. అట్టి సమయాలలో బెండుతో చేసిన కొయ్య గుఱ్ఱాలలోకి దూరి నడుస్తున్నా, సవారి చేస్తున్నట్లు అభినయిస్తూ, ఆకర్షణీయంగా రంగులు పూసుకొని కూనిరాగాలు తీస్తూ, వీధుల వెంబడి పరుగులు తోలుతుంటారు. పోలీసుల వేషాలలో ఉన్న విదూషకులు, సి.టి. ఆక్టు నేరస్తులను పట్టుకొన్నటువంటి ఘట్టాలు, చెంచులక్ష్మిని వెతుకుతూ పోతున్న నారసింహుని విలాపాలు, కాగితాల అట్టల గదలతో ఝుడిపిస్తూ, మధ్య మధ్య బీడిపొగలను ఉషారుగా వదలిపెట్టుతూ, దుర్యోధనుడిని విడిచిపెట్టి, ధర్మరాజుపైకి పరిగెత్తుతుండే భీముడి ప్రలాపాలు, చుట్టు మూగిన గ్రామస్థులను ఆనందంలో ముంచుతూ తేలుస్తుంటాయి. ఔచిత్యాన్ని నీళ్లలో కలిపే వేషగాండ్లలో, బాటా బూట్లను తొడుగుకొన్న శ్రీకృష్ణులు, పించబోసిన ధోవతులను కట్టుకొని వకీళ్ల నల్లకోట్లను తొడుగుకొని, నామాలు ధరించి నల్లకళ్ళద్దాలతో నాట్యమాడే శివుడు, విభూతి బూసిన సీతారాముళ్లు, ప్రేక్షకులలో పొట్టలుబ్బించే నవ్వును పుట్టిస్తుంటారు.

వివాహాలకు, కర్మలకు అనేక కార్యాలలో యానాదిమేళం పెట్టుకొని, జరుపుకుంటారు. రెండవది 'కీలుగుర్రాలు' ఆటలో కడునేర్పరులు. నెమలినాట్యం ఆడుట వెన్నతోపెట్టినవిద్య నెమలినే మరిపిస్తారు. పిల్లనగ్రోవి ఆలాపనలో వీరికి

వీరే సాటి.  హాస్యం, పుట్టుకతో వచ్చిన కూసువిద్య, సైడ్ డ్రమ్ములు వాయించుటలో నిష్ణాతులు.  కీలుగుర్రాలతో నాట్యభంగిమలలో, నెమలిఆటలో హాస్యనటుని మాటలతో రక్తి కట్టించి చూపరులను ఆశ్చర్యచకితులను చేస్తారు.  యానాదిమేళం, కీలుగుర్రాలు, బృందాలుగా ఏర్పడి, ఒక వృత్తిగా పెట్టుకొని, కొంతమంది యానాదులు జీవనం సాగిస్తారు.

## ఎరుకల గద్దె-యానాది సోదె

ఎరుకలశింగి చెప్పే "గద్దెకు"కు యానాది చెప్పే 'సోదె'కు పోలికలకన్నా చీలికలే హెచ్చు. ఇద్దరు ఇష్టదైవాన్ని మొదట ప్రారంభిస్తారు. ఇరువురు జరిగిన లోపాలను రాబోయే మార్పులనుసూచిస్తారు. తమ అనాదరణవల్ల పితరులకు, దేవతలకు కలిగిన కోపాన్ని పోగొట్టుకొనుటకు కానుకలను, పూజలను సమర్పించుటను అంగీకరిస్తారు కాని సోదెలో చెప్పే మనిషికి, చెప్పించుకొనే అతనికి స్పర్శ సంబంధం ఉండకూడదు. గద్దెలో ఉండి తీరుతుంది. గద్దె చెప్పేవారు ఎల్లప్పుడూ స్త్రీలే. సోదెను చెప్పేవారు ఎల్లప్పుడూ పురుషులుగానే ఉంటారు. గద్దెలో సోదెలోవలె బలకొట్టపనిలేదు. రెంటిలోను దైవం చెప్పేవారికి పూనుతుంది. సోదె గంటలకొద్దీ జరుగుతుంది. గద్దెలో చెప్పించుకొనేవాడి ముఖంలో కలిగే మార్పులను క్షణక్షణానికి కనిపెట్టుతుంది శింగి. సోదెలో ఇది అవసరముండదు.

యానాది సోదె అర్థంలేని గొలుసు భజన.  ఎవరైన పట్టువిడుపు లేనివిధంగా కొండవీటి చేత్రాడు వలె మాట్లాడుతుంటే 'ఎందుకీ సోదె' అనే మందలింపు నెల్లూరు జిల్లాలో అనాది వాడుక.  యానాది పలికిన వాక్యంలో ఒక్క కడపటి మాట మాత్రం అందుకొని, దాన్ని సాగదీసి కీచుగొంతులో మరల అతనికి అందియ్యడమే బలకొట్టడం.  బలకొట్టేది ఎప్పుడు ఆడమనిషే.  ఆమె లేకుంటే సోదె సాగనే సాగదు.  సోదె చెప్పే యానాదులు ఊరికి ఒక్కరైనా ఉంటారు.

- ❖ యానాది భాగోతాలు – కీలు గుర్రాలు ఆడే బృందాలను గుర్తించి వారి ఆట పాటలకు జాతరలలో పండుగలలో కొద్ది స్థాయిలోనైనా అవకాశం కల్పించాలి.
- ❖ ప్రతి సంవత్సరం గోనుపల్లి యానాది దంపతులతో పెంచలకోన నరసింహస్వామి కల్యాణం జరిపించాలి.

# "అంగడి బియ్యం - తంగేడు కట్టె"

## పర్యావరణంతోపాటు నశిస్తున్న బతుకుతెరువులు

నెల్లూరుజిల్లాలో కడలి ఓరకుకొండలకూ నడుమన చిట్టి అడవులు ఉంటాయి. చలితరిలో కూడా ఆకులు రాల్చకుండా ఎప్పుడూ పచ్చగా ఉండే అడవులు ఇవి. చిన్నచిన్న ఆకులూ ముళ్లూ ఉండే పొదచెట్లు ఎక్కువగా ఉంటాయి ఈ అడవులలో. ఈ చెట్లలోని చాలారకాలు పదిపన్నెండు అడుగులకు మించి ఎత్తు ఎదగవు. ఎత్తుగా ఎదిగే మానులు తక్కువగా ఎక్కడో ఒకచోట ఉంటాయి. ఈ అడవులలో చెట్టూ, చేమా:

1. **పొదచెట్లు :** అడివి గుమ్మడి, అడివిపత్తి, అల్లి, ఎలుతుర, కలిగి, కోతి దురదగుంట, గొంజి, గుమ్మిడి, గొడ్లచిప్ప, చిట్టీత, చిన్నవావిలి, జిల్లేడు, తంగేడు, తెల్లజిల్లేడు, తెల్లదిండిగ, దిండిగ, దురదగుంట, నరగొంజి, నల్లపెడమల్లి, పెడమల్లి, పెద్దవావిలి, బందారి, బొంత జెముడు, బీర, బొలిజ, మంగ, మగబీ, మరట, మిరపగొండ.

2. **మానులు :** అడివినిమ్మ, అత్తి, ఆరి, ఇప్ప, ఈత, ఉలిందర, ఊటి, ఊడగ, ఎనమద్ది, కడప, కరక, కానుగ, కోయి, కోరింద, గుంపెన, గరికముట్టి, గుబ్బకోరింద, గొట్టి, జమ్మి, జానకి, జీలగ, జువ్వి, తండ్ర, తురకేప, తెల్లఉప్పిరి, తెల్తగోని, తెల్లబురుగుడు, తెల్లతుమ్మ, తెల్లమద్ది, తెల్లముస్టి, నక్కిని, నల్లఉప్పిరి, నల్లగోని, నల్లతుమ్మ, నల్లబురుగుడు, నల్లముస్టి, నెరిణి, నేరేడు, పరిగి, పాల, పులగర, బొంజేడు, బొంత, బిక్కి, బోదము, మర్రి, ముష్వేప, మోదగ, రాగి, వెలగ, వేప, సిరిమామిడి, సీకినేరి.

3. **తీగలు :** ఈదేటి, ఎలికచెవ్వు, ఎల్లగడ్డ, కుందినకొమ్ము, కలిసె, కసుపు నిమ్మటాయి, కోవంట, గురిగింజ, గెరడ, పాల, తాంబేటి, తమ్మ, తిప్ప, తూటి, తెల్లీసర, దూసరి, నల్లీసర, నాగేటి పణత, నిమ్మటాయి, పంజాకు, సాముదొండ, పాల, పొడపత్రి, బొంకిన, బొక్కిన, బొద్ది, మంచి దొండ, మగసిరి, మల్ల, మేకమెత్తని, యాద, విసబొద్ది, సుగందపాల.

4. **గడ్డిరకాలు :** ఇడవలి, ఉప్పుగరిక, ఊటుతుంగ, గరిక, గొద్దుతుంగ, జమ్ము, తండు, దరబ, వట్టీరు.

5. **నేలమొక్కలు :** అటికిమామిడి, అడివితాళిసి, అడివిసేగ, అత్తిపత్తి, అల్లిగడ్డ, కలబంద, కుక్కతొళిసి, కుప్పింటి, గాయపాకు, గుంటగలగర, చెంచలి, చెంబోతు, చెప్పుతోటాకు, జడపత్రి, తుమ్మి, నక్కఎరగడ్డ, నీళ్లచెంచలి, నల్లేరు, పలకాకు, పొనగంటి, బెణుకాకు, వక్కగడ్డ, సేగ

6. **నీటిమొక్కలు :** అంతరదామర, అల్లిదామర, గిట్టిగడ్డ, గుర్రపుగిట్ట, జల్లిపాచి, తామర, తెట్టుపాచి.

7. **వెన్నెముకలేని ప్రాణులు (అకశేరుకములు) :** అగ్గిని మండలం, అడివిజెర్రి, ఇసుళ్లు, ఎంట్రకాయ, ఎర్ర, ఎర్రచీమ, కంతిరీగ, కట్టిచీమ, కమ్మట పురుగు, కల్లేరుగాబ, కాకాసిగుల్ల, కాసిప్ప, కాళ్లచెలిది, కుక్కఇసుళ్లు, కుమ్మరిపురుగు, గండుచీమ, గుంటచెలిది, గొండుపురుగు, గొద్దరొయ్య, గొల్లబామ చెరువుబుడ్డ, చెవుగులుము, జీడిపురుగు, జీరంకి, జోరీగ, తలకాయరొయ్య, తూనీగ, తేనీగ, తేలు, నత్తగుల్ల, నల్లచీమ, నేలమానికలు, పరంగిచీమ, పరడ, పిత్తిపురుగు, పెద్దకుంక, పేటజెర్రి, పేడపురుగు, బర్రిసుళ్లు, బాపనచీమ, మంట్రగబ్బ, మిడత, మిణకరబూసి.

8. **వెన్నెముకగలవి (సకశేరుకములు):**

I. **జలచరాలు :** ఆకుజెల్ల, ఇసికి పుర్రి, ఉలస, కూరుమాయ, కొరవేణి, గెరిగేణి, చంచుమూతి పక్కి, జెల్ల, తిక్కకొడిపి, తేలుమేణి, దుర్రు, పక్కి, పస్తారుపక్కి, బెళ్లపక్కి, బేడిస, బొమ్మడాయి, మట్టగుడిసి, మాపురాయి, మీగడజెల్ల, మొలుగు.

**II.** **ఉభయచరాలు :** కప్ప, గోద్రుకప్ప, చిన్నతాంబేలి, వసురుకప్ప, వురలుకప్ప, పెద్దతాంబేలి.

**III.** **ప్రాకేవి :** ఉడుము, ఊసరబిల్లి, కట్టిడి, కుమ్మరిసాన, గుడ్డిపెంజిరి, గొట్టికట్టిడి, జెర్రిపోతు, తాటిబొలుగు, తుసకట్టిడి, తొండ, నలికిచ్చి, నల్లదాసరి, నాగుపాము, నిప్పుకట్టిడి, నీళ్లనాగు, నీళ్లపాము, నూనికట్టిడి, పచ్చిరికపాము, పెంజిరి, పెనుకట్టిడి, బల్లి, బొక్కుతొండ, మిన్నాగు, రక్తపెంజిరి, వానకోయిల.

**IV.** **పులుగులు (పక్షులు) :** అబకపిట్ట, ఆసట అప్పటాయి, ఇక్కలాసిగోడు, ఉత్తీత, ఉల్లంకి, ఎల్లాయి, ఏటిఉల్లంకి, కంకణాయ, కాకి, కారవాయి, కుంకులదొడ్డు, కోగిలి, కౌజు, గద్ద, గిలకడేగ, గుడ్డికొంగ, గుడ్లగూబ, గువ్వ, గొంజిపిట్ట, చింతొక్కు, చిలవ, చీకిరాయి, జమ్ముకోడి, జిట్ట, జీనువాయి, జుట్టుకత్తి, జెముడుకాకి, తెడ్డుమూతికొంగ, తెల్లకంకణాయి, తెల్లఒడిమి, నల్లఒడిమి, నల్లించిగోడు, నామాలకోడి, నానపచ్చి, నీళ్లకాకి, నీళ్లకోడి, పసలపోలుగోడు, పాలపిట్ట, బుడంకోడి, బొల్లికోడి, బెళాయి, మంచిగద్ద, మాలకాకి, ముక్కుపిట్ట, రాతికౌజు, సాతికొంగ.

**V.** **పాలిచ్చేవి (క్షీరదాలు) :** చెవులపిల్లి (కుందేలు), కొంకనక్క, జంగుపిల్లి, దేవాంగపిల్లి, నత్తపిల్లి, పునుగుపిల్లి, మంచినక్క, మానుపిల్లి, ముంగిస, మెంట్రవ. (ఊరిమేకలు, గొర్రెలూ, గొడ్లు).

ఈ చెట్టూ, పుట్టా అంతా వడిగా కనుమరుగు అవుతూ ఉంది. అటవీ శాఖవారు ఈ చిట్టి అడవులను వేళ్లతోపాటు కుళ్లగించి తవ్వేసి ఆ తావున తగిలము (యూకలిప్టస్) మానులను పెంచుతున్నారు. తగిలము మానుని నమ్ముకొని బతికే మనుములు మన దేశంలో లేవు. ఆస్ట్రేలియాలోని 'కోలా ఎలుగు' అనే మనుము మట్టుకే తగిలము ఆకుల్ని తింటుంది. కాతా పూతాలేని తగిలము మానులు మట్టుకే ఉండే అడవిలో పురుగూపుట్రా బతికేది ఎట్లా? పురుగూ పుట్రా దొరకకపోతే పిట్టలూ బల్లులూ బతుకుతాయా? అవిలేని అడవిలో జంతువులు మనగలవా?

నాకు తెలిసిన ఒక అడవిఅధికారిని ఇట్లా ఎందుకు చేస్తున్నారు అని అడిగినాను. దానికి ఆయన 'ఇవ్వాళ మానవ నాగరికతకు కాగితం ఎంతో అవసరం. కాగితం కావాలంటే యూకలిప్టసును పెంచాల్సిందే' అన్నాడు.

ఈ అడవిలో వివరాలు నాకు అందించినవారు పెనుబేటి మునెయ్య, వెంకటమ్మ అనే డెబ్బయిఏళ్లు పైపడిన ఏనాది ఆలూమగలు. వీరిది నెల్లూరుజిల్లా, చిట్టమూరు మండలంలోని ఎల్లసిరి అనే పల్లె. నాకు చెపుతూ వాళ్లు అన్న మాటలను మీరూ వినండి.

'ఈ తగిలం మాన్లు ఒచ్చినాక మేము చానా అగసాట్లు పడిపోతుండాము అబయా. పెరక్క తినేదానికి బీరాబిక్కీ కలిగి గొంజికాయలు లేకుండా పోయినాయా. లోడుకోని తినేదానికి అల్లి, వక్క, గిట్టి, దామరగెడ్డలు ఉరవేలేకుండా పోయినాయా. అడివినంతా టాకటర్లతో దున్ని గుంటా మిట్టా సదరపెట్టేసినారు. నీళ్ళు నిలిసే గుంటలు లేక చేపాజెల్లా కరువయిపోయినాయా. కవుజులూ పూరేళ్లూ కంటికి కనిపించి ఎన్నేళ్లు అయిందో. అంగడిబియ్యం, తంగేడుకట్టి అన్నట్టు అయిపోయింది మా బతుకు. టోరుబియ్యమే గతిఅయింది మాకు ఇప్పుడు.

*- స.వెం.రమేశ్ - తెలుగుభాషోద్యమ సమఖ్యా*

*xxxxx*

**చేపలతో వస్తు మార్పిడి :**

చేపలు పట్టడం ఒక వృత్తి. వలలు, ఎలలు, కొడాలు తయారుచేసుకొని పంట కాలువల్లో చేపలు పట్టుకొంటారు. ఆ పట్టిన చేపల్ని పట్టుకొంటారు. ఈ పట్టిన చేపల్ని చిన్న గుడ్డ పీలికల్తో మూటలు కట్టిగాని, తాటాకుముంగాంలో గాని తెచ్చి వూళ్లో అమ్ముతారు. చిల్లర పైసలతో బాటు చింత పండు, మిరపకాయలు అడిగి పెట్టించుకొంటారు. చద్దన్నం, గంజినీళ్ళు పోస్తే ఆనందంగా తినడమో, తీసికెళ్ళడమో చేస్తారు. కొందరు ఆసాములు కొడాలు కొని ఇస్తారు. అప్పుడు వాళ్ళకు కొన్ని చేపలు ఇవ్వాలి. చేపలు బాగా ఇష్టమున్న గ్రామస్తులు మసక చీకట్లోనే కాలువల దగ్గరకుపోయి కొడాలు తీయగానే చేపలు కొనుకొంటారు. ఇళ్ళ దగ్గరయితే చింతపండు, మిరపకాయలు ధారాళంగా ఇచ్చి, గంజినీల్ళు పోసే వాళ్ళుంటే చేపలు ప్రత్యేకంగా తెచ్చి ఇస్తారు ఏ పని అయినా వాళ్ల కిష్టమైన రీతిలో, ఇష్టమొచ్చినట్లు చేస్తారు తప్పితే వేరే వారి ఒత్తిడితో పనిచేయరు. ఉంటే తింటారు. లేకపోతే

పస్తులుంటారు. అంతేగాని "లేదు" అనే విచారం వుండదు. కాకపోతే వూళ్ళో రైతులు ఒకరిద్దర్ని ఆశ్రయించి వుంటారు. వాళ్ళు పెట్టింది తింటూ చెప్పింది చేస్తుంటారు.

**మాదా కబళం – సందా కబళం :**

ఆడవాళ్ళు మాత్రం చీర జాకెట్టు వేసుకొంటారు. కాకపోతే అవి పాత చిరుగుల గుడ్డలే. సాయంత్రం పిల్లల్తో కలసి 'అమ్మా ! మాదా కబళం – సందా కబళం' అంటూ కబళానికి పోతారు. దాంతోనే అంతా సర్దుకొంటారు. పిల్లలకు బట్టలుండవు. మట్టిలో, బురదలో, నీళ్ళలో ఆడుకొంటూ వుంటారు. అనారోగ్యంతో చనిపోతూ వుంటారు. బ్రతికిన వాళ్ళు గొప్ప వ్యాధి నిరోధకశక్తితో జీవిస్తారు. జబ్బులొస్తే అన్నీ చిట్కా వైద్యాలతోపాటు దిష్టి తీయడం. వేపమండలతో మంత్రం వేయడం కూడా పాటిస్తారు.

**సినిమా సరదాలు :**

సినిమాకు పోవడమంటే చాలా సరదా. చక్కగా తయారయి గుంపుగా కేరింతలతో ప్రక్కవూరు సినిమా హాలుకు నడిచి వెళతారు. పండగలప్పుడు ప్రత్యేకంగా గ్రూపు డాన్సులు వేస్తారు. చిన్న చిన్న డైలాగులతో మధ్యలో రెండు లైన్లు సినిమా పాటల్తో చిందులేస్తారు. "చల్లని రాజా ఓ చందమామ" లాంటి పాటలు తమ డోలు దరువులకు అనుగుణంగా పాడుతారు. దేవాలయాల్లో ఉత్సవ సమయంలో కీలు గుఱ్ఱాలు, నెమలి డాన్సులు వీరి ప్రత్యేకత.

**యానాదుల పాటలు – సామెతలు :**

'యాన్డోడికేందిరా అంత పెద్ద వాలగ'

'నక్కి సగిలించేదే మేలనే నమ్మకము'

'యాన్దోళ్ళకెందుకయ్యా కన్ను పొయ్యేటంత కాటుక'

"ఎంత మంచివాడమ్మా – యాడకి పోయినాడమ్మా

గుట్టమీది కెక్కాడు – పుట్టతేనె తెచ్చాడు

శెట్టిదొర్లో దూకాడు – మట్టగిడసలు తెచ్చాడు

పిట్టల కుచ్చులేస్తాడు – కట్టెలమోపులు మోస్తాడు

కూటినీళ్లకు వాస్తాడు – ఏటి కావలికాస్తాడు

పుట్టినా గిట్టినా ఒకటేనంటాడు – కట్టుబట్టలతోనే కాలం గడిపేస్తాడు

ఎంత మంచివాడమ్మా – యాడకిబోయినాడమ్మా

ఈడుజోడు ఉంటే ఎంతో పనిచేస్తాడు

కాడూ ఎదురైనను కంచుగంట మోగిస్తాడు

ఎంత మంచివాడమ్మా – యాడికిబోయినాడమ్మా"

యానాదులో ఎట్ల బొయ్యిరో – యాదగిరి చెరువులోకి దేవబొయ్యిరో

వాళ్ళు రాబోతరా, మనం చూడబోతమా–చుక్కబొట్టు పట్టుకోని నిక్కబోతమా?

## ఆదర్శదాంపత్యం

పెనిమిటి కలుగులు తవ్వుతున్నప్పుడు భార్య పక్కనచేరి ఉసి గొల్పుతుంటుంది. భర్త వడ్లు దంచుతుంటే భార్య చేటతో చెరుగుతుంటుంది. పెనిమిటి గుంటచేపలు పట్టుతుంటే, గట్టున కూర్చున్న భార్య వాటిని ఏరి తాటాకుల సంచిలో వేస్తుంటుంది. మగడు సోదెచెప్పుతుంటే స్త్రీ బలకొట్టుతుంటుంది. పక్క గ్రామానికి ప్రయాణమై పోయినా ఆలుమగలు కలిసి ఒరుసుకుంటూ నడువవలసినదే.

పనులు పడని దినాలలో జవరాలి గారాబుఒడిలో గంటలకొలది కూలబడి పేలు కుక్కించుకోవడమే అతనికి తెలిసిన అలవాటైన విశ్రాంతి. ఎలుక కలుగులో త్రవ్వుతూనో, నిరపాయకరమైన చిలవలకు, పాలపిట్టలకు ఉచ్చులు ఒడ్డుతూనో, గుంటచేపలకు చెలాల నీళ్ళు కుండపెంకులతో చల్లుటతోనో దినమంతా నిమగ్నులైన యనాదులు అట్టి సామాన్యమైన పనులనుకూడా 'వేట' అని పిలుచుకుంటారు. యానాదిచేసే పనిపాటలు ఇంటిలోని సంకటి కష్టాన్ని బట్టిగాక, పనులఫక్కీని బట్టి, అవి తమంతటతామే అతన్ని వెతుక్కొని వచ్చినపుడు, అతనికుండిన యిష్టాన్ని బట్టి, ముందురాత్రి పాటిదిబ్బమీద అర్థరాత్రి కోడికూత వరకు జరిగిన తప్పెటవేడుక జాగరణమునుబట్టి, అప్పటి శీతోష్ణస్థితినిబట్టి, ఇల్లాలి కౌగిటిబిగువుయొక్క పట్టువిడుపులమీద ఆధారపడుతుంది.

యానాది స్త్రీలకు వైధవ్యం లేదు. ఎందుకంటే, బిడ్డలు కలిగిన తర్వాత భర్త చనిపోయినా, విడిచిపెట్టిపోయినా, బిడ్డలను పోషించడం భారమని, స్త్రీలు మారు మనువుకు దాసులవుతారు. అయినా కలసివున్నంతవరకు, కలదు సుఖమని భావించి, మాటల్లోనే విడిపోతారు. అంతా తృటిలో జరిగిపోయేదే. వారి సంసార దాంపత్యం నిలుపు, అలుపులేని జీవన సరళి.

**యానాది వైద్యం :**

భార్యకు నవమాసాలు నిండగానే ప్రతి యానాది అడవికిగాని పొలాల్లోని బీళ్లలోకిగాని పోయి పది పంద్రెండు రకాల వేళ్లను తీసుకొనివచ్చి సిద్ధముగా ఉంటాడు. నొప్పులు సోకగానే కుండలో నీళ్లు నింపి వేళ్లతో కషాయం కాస్తాడు. కన్నతరువాత పదిరోజుల వరకు మంచినీటికి బదులు ఈ కుండకషాయాన్ని బాలింత త్రాగుతుండవలసినదే. అందువల్ల బాలింతకు ఏ జబ్బు రాదని, పైగా సత్తువను కషాయము ఇయ్యగలదని యానాదుల నమ్మకము. ఈ కషాయంలో ఉడకపెట్టే వేళ్ల, చెక్కలపేర్లు – పెద్దమాను, ఆకుచెముడు, ఎర్రవాలుడు, నల్లమునుకుడు పొరము మొక్క, వారగోగు, తెల్లబలుగుడు, నల్లబులుగుడు, సోమి, విషబుద్ధి, నేలవేము, చేదుపుల్ల, నేలగుమ్మడి, చిల్ల, బాలింత సందుమి చెక్కలు.

స్త్రీలకు అతి సునాయాసంగా కాన్పు జరుగుతుంది. ఆసుపత్రుల మంత్ర సానులువారికి పనికిరారు. యానాదులలోనే తెలివితేటలు గల అందెవేసినచేతులు ఊరూర ఉంటారు. మన యిండ్లలోని వంటింటి వైద్యాలవలెనే యానాదులకు కూడ అనేక చిన్న చిన్న జబ్బులకు అనేక క'ఆయాలు ఉన్నాయి. వాటిని వదిలిపెట్టి మన మందులు పుచ్చుకొనుటకు వారు ఎంతమాత్రం సమ్మతించరు.

ప్రతి యానాదికి ఏదో ఒక వనమూలిక, ఏదో ఒక వ్యాధికి తెలియకుండ ఉండదు. నెల్లూరు, చిత్తూరు జిల్లాలో ఆయుర్వేద ఔషధానికి కావలసిన చెట్ల బెరడులను, వ్రేళ్ళను, గడ్డదినుసులను, ఆకులను, పూలను, విత్తనాలను వైద్యులకు తెచ్చియిచ్చేది యానాదులే.

## సంతానబలం

యానాదులు కూటికి పేదలైనా, సంతానంలో మాత్రం ధనవంతులనే చెప్పాలి. అందుకేనేమో కలవారిండ్లలో బిడ్డలుపుట్టి, పుట్టినవారు పుట్టినట్లుగా చనిపోతున్నవారు, ఆ బిడ్డలను పుల్లి విస్తరాకుల్లో పొర్లించి యానాదికులంపేరుతో యానాదయ్య, యానాదమ్మ అని పేర్లు పెట్టుకుంటారు.

## యానాది వైద్యుడు

సిద్ధీపురం సంఘానికి చెందిన పట్రా చెంచయ్య ఇటు సోదె అటు నాటువైద్యం చేసే అరుదు యానాది. యానాదుల్లోనేకాక గ్రామంలోకూడ కాస్త మాట సాగిన వాడు. అడిగినవాడికల్లా కుగ్రామాల్లో మందులులేని ఆస్పత్రుల్లో పనిచేసే సర్కారు డాక్టర్లు రోగులను తృప్తిపరుచుటకు ఇచ్చే నీళ్ళ ఇంజెక్షన్ల వలె సంచిలోనుండి తీసి ఒక ఎర్ర మాత్ర చేతిలో పెడుతుండడం వల్ల, ఇరవైఏండ్ల వరకు చెంచుగాడుగానే ఉండిన యానాది, చెంచయ్య అయినాడు. గుంట కట్టన రెడ్డోరి కోటాము కావలి కాస్తూ వేయించుకొన్న తలుపులేని, కంతకుండా దూరిపోవలసిన తాటాకుల గుడిసె తిన్నగా వసారాగా మారి, ఐదారు సంవత్సరాల క్రిందట ఆదివాసి సంక్షేమశాఖ పుణ్యాన పెంకుటిల్లుగా అవతారమెత్తింది. చెంచయ్య "ఆయుర్వేద కుటీరం" లో ఔషధాలకు వాడే ఓషధులు ఇవి.

**జ్వరాలకు** : నల్లఉప్పల చెక్క, కోలముక్కుచెక్క, ఈసరవేళ్ళు, నేలవేముచెక్క, వాగుడు చెక్క, పొనగాని చెక్క, వెర్రిబిల్లు చెక్క, మంచిబిల్లు చెక్క, వెర్రిచిల్లచెక్క, మంచిచిల్లచెక్క, తెల్లగుమ్మడిచెక్క, బాలింత సుదుముచెక్క, ఏనుగ నరగుంజి చెక్క, మంచి నరగుంజి చెక్క, కరక్కాయ చెక్క, తిప్పతీగె, దంతివ్రేళ్లు, పెద్దమానుచెక్క, ఆకుచెముడు చెక్క.

**విరోచనాలు కట్టుకొనుటకు**: వేపబంక, ఉల్లిందరబంక, ఎద్దుసోగచెక్క

**భేదికావడానికి** : భేదిచెక్క కషాయము, కరక్కాయ కషాయము, సుంకేశిల ఆకులు, రేల ఆకులు లేక పండ్లు.

**కడుపునొప్పికి** : కోలముక్కి చెక్క కషాయము, తంగేడుచెక్క కషాయము, జిల్లేడుచెక్క కషాయము.

**తీటకు** : దేవదారు రసము, సన్నమల్లి ఆకులరసము.

**గాయాలకు** : ఊటి ఆకు, పిచ్చిక బీరాకు, గబ్బు ఆకు, రాగిచెక్క, పూడిమద్దిచెక్క, ఎద్దుసాగచెక్క.

**బెణుకులు** : ముష్ఠి పండ్లు, కణితి మూలుగు, గంజేరు ఆకులు, తుత్తురేణి ఆకులు.

**పాముకాటుకు** : వెట్టిబిల్లు చెక్క, వెట్టిబిల్లు, మంచిబిల్లు, వల్లముష్ఠి చెక్క లేక వేళ్ళు, నల్లముష్ఠిచెక్క లేక వేళ్లు, పొనగాని, నీళ్ళవేము, నాగముష్ఠి, పిచ్చికబీర, పాముదొండ, తిప్పతీగె, తంతివేళ్ళు.

**తేనెటీగ కాటుకు** : తేనెను రాసుకోవలెను.

ఏ వనమూలికలవీ, ఎందుకవసరమో! యానాదుల్లో కొందరికి బాగా తెలిసి యుంటుంది. ఇది పెద్దలనాటి నుండి అభ్యాసంగా వస్తున్న, కూసు విద్యలాంటిది ఈలాంటివారిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించి, జీవనోపాధి కల్పించి, వనమూలికలను సేకరింపజేసి, ఆయా గిరిజన సంఘాల్లో ఆయుర్వేద వైద్యశాలలు ఏర్పాటుచేసి, వనమూలికలు గుర్తింపు, వాటి సుగుణాలు మాసిపోకుండా చేయగలరని, కొంతమందికైనా జీవనోపాధితో, గిరిజనులకు తక్కువ ఖర్చుతో, నివారణ కాని మూలవ్యాధుల బారినుండి రక్షణ కలుగగలదు.

xxxxx

## యానాదులు సేకరించే ఆకులు, గడ్డలు, ఫలాలు

**ఆకులు** : బొద్దిఆకు, కలిశ, బీర, గడ్డనెల్లి, దేవదారు, తాబేటి, పొన్నగంటి, నెల్లి, గొట్టిగడ్డల, సన్నపాయ, గున్నంగి, పొదపాత్ర, తూటాకు, నీరుగబ్బ.

**గడ్డదినుసులు** : గొట్టిగడ్డలు, గిట్టి, గోరుచుట్లు, ఇంజేడి, కొండబోరాయ,

కొండెల్లి, పూరిఎల్లి, అడివి పెండలం, భూచక్రగడ్డ, పెన్నేరు, పెద్దీత, చిట్టీత, కొండఈత, మొగశిరి, కన్నెకోమల, అల్లి.

**ఫలాలు** : పొగడపండ్లు, గుత్తి, బీర, కలే, కొండఈత, మోవి, అల్లి, దేవదారు, తుమ్మిక, వానకలే, చార.

**యానాదుల సాధనసామగ్రి**

**ఇల్లు** : నేల గుడిసె, కోల గుడిసె, కత్తెర గుడిసె, చుట్టు గుడిసె, తాటియాపాకుల పాక.

**పాత్రలు** : కుండ – అన్నం వండుటకు

మూకుడు – కుండపై మూతగా వాడతారు, గంజివార్చుకి ఉపయోగపడును

ముంత – నీళ్లు త్రాగుటకు

పొంత – కుండ నిండా నీళ్లు పోసి, పొయ్యికి ఒకభాగంలో, నేల కుదురుజేసి వంటపాత్రకు అనువుగా వుంటుంది. దీనిలో నీరు (పొంత) కాగినపుడు చిన్నబిడ్డల స్నానానికి వాడుతూ ఉంటారు.

**అబక** : అర్థచంద్రాకారపు టెంకాయచిప్పకు, ఇరువైపుల రంధ్రాలుచేసి, గట్టివెదురుపుల్ల దోపి, బిగించి గంటెగా వాడుకుంటారు.

**సిబ్బి** : ఈతపుల్లలతోగాని, వెదురుపుల్లలతోగాని, చాపలా గుండ్రంగా వెడల్పుగా అల్లుదురు. దీంట్లో ఉడికిన చేపల కూరను వడబోస్తారు, ఏ వస్తువైన ఆరబెట్టుకొనుటకు వాడుకుంటారు.

**తెడ్డు** : వండే ఆహారపదార్థాలను కలియబెట్టేందుకు ఉపయోగిస్తారు.

**కుదురు** : తాటినారతో లేక వరిగడ్డితో గుండ్రంగా రింగులా తయారుజేసి, పాత్రలు దొర్లిపోకుండా ఉండేందుకు వాడు కుంటారు.

**మసిగుడ్డ** : పొయ్యిమీదవున్న వేడిపాత్రలను దింపేందుకు వాడుతారు.

**ఊదురుగొట్టం** : లావుపాటి వెదురుబొంగు, ఒక అడుగుముక్కను దంచి, పొయ్యి మండనపుడు ఉపయోగిస్తారు.

**పొయ్యి** : సమానఎత్తులో మూడువైపుల రాళ్ళుపెట్టి, పొంతకుండను ఒకపక్క వుంచుతారు.

కంటి, బుంగ, కబవ – నీళ్ళు తెచ్చుకొనుటకు వాడతారు.

**చెకుముకిరాయి** : అయస్కాంతం ఇనుపముక్క! పలుకు కన్నెరాయి ముక్కలు, జెమ్ముదూది కలయికతో నిప్పు ఏ క్షణంలోనైనా తయారు చేసుకుంటారు.

**లిక్కి కొడవలి** : ఆయుధంగా, వేటసమయాలలో వాడుతారు.

**కత్తురపార** : ఇది యానాదుల జీవనోపాధి ఆయుధం, అర్జునుడికి పాశు పతాస్త్రంలాగ, యానాదులకు దేవుడిచ్చిన వరంతో కూడిన ఆయుధమనే చెప్పవచ్చును.

**ఉచ్చులు** : పక్షిజాతిని పట్టేందుకు వాడతారు.

**వలలు** : చేపలు, కుందేళ్ళు మొదలగు చిన్న చిన్న జంతువులను పట్టి వేటాడేందుకు ఉపయోగిస్తారు.

**తాబేటికాయ** : మట్టితో తాబేటి ఆకారంతోజేసిన, నీటి నిలువపాత్ర, వేసవి కాలంలో వేటకు పోయినపుడు వాడుకుంటారు.

**తాటిబుట్టలు** : చేపలు మొదలగు వస్తువులు వేసుకునేందుకు వాడుకుంటారు.

**ఉట్టి** : గుడిసెలోని బొంగులకు కట్టి, అందులో అన్నం, కూరలు పాత్రలలో పెట్టి దాచుకుంటారు.

**ఊతలు** : తిత్రి,కోడాలు, గాలపుచువ్వలు, చేపలుపట్టేందుకు వాడుతారు.

**గూడలు** : జమ్ముతోగాని, తాటియాకులతో తయారుజేసి, ఎండా, వానాకాలాలలో, గొడుగుల్లా వాడతారు.

| | | |
|---|---|---|
| **గొరుసకత్తి** | : | వేటలలో రక్షణగా వాడతారు. |
| **విసురువల** | : | మడుగుల్లో, చెరువుల్లో, ఏటిలోను, నీళ్ళలో విసరివేసి, చాకచక్యంగా వలను లాగుతూ జవిరి చేపలను పడతారు. |
| **కండెలవల** | : | ఏటి నీళ్ళలో అడ్డంగాపడి, అటు ఇటూ తుకిడీలుకొట్టి, వలలో పడిన చేపలను పట్టి, గట్టుకు విసరి, తాటిబుట్టల్లో వేసుకుంటారు. |
| **ఊదరకుండ** | : | ఎలుకలను పట్టేందుకు, కుండలో చెత్తా చెదారంవేసి నిప్పుపెట్టి, కుండ అంచుభాగం, కలుగుమీద కప్పి కుండకు సన్నని బెజ్జం ఏర్పాటుచేసి, ఆ బెజ్జంద్వారా, నోటితో గాలిని ఊదిన, కన్నంలోపల పొగనిండుకొని, లోనఉన్న ఎలుకలు చనిపోయేంతవరకు బాగా ఊది, కొద్దిసేపైన తర్వాత, కుండతీసి, కన్నం ఎంతవరకు పోయివున్నదో కత్తురపారతో, తవ్వుకుంటూపోగా, అగపడిన ఎలుకలను పట్టి బుట్టలో వేసికుంటూ వేటసాగింస్తారు. |
| **ఇనుపశూలం,** | | |
| **చిన్నగడ్డపార** | : | ఇది ఎంర్రకాయ బొక్క పైభాగంలో, భూమిలోపల పొడవుగా, లోనవున్న ఎంర్రకాయ బైటికిరాగా, ఒక్క నిమిషంలో ఎంర్రకాయను బుట్టలో వేసికొని, వేట సాగించుచూ బుట్టలు నింపుతారు. |
| **పంగలు కర్ర** | : | నాలుగు అడుగుల పొడవు, ఊటికర్ర, ఎదురుకర్రగాని, ఒకపక్క పంగలుతోవున్న కర్రను ఎంచుకొని, అది ఆయుధంగా చేబూని పామును తలపై నొక్కిపట్టి, సూక్ష్మంగ పట్టి తోలుతీసి అమ్ముకుంటారు. |
| | | పగిలినకుండలను బొచ్చెలుగా ఏర్పాటుజేసికొని చిన్న చిన్న కాలువలు, మురుగులకు కట్టలువేసి నీళ్ళు నిల్వగ, ఆ |

నీటినంత చల్లి, తేలిన చేపలను పట్టుకొని బుట్టల్లోవేసికొని పోయి అమ్ముకొని పొట్టపోసుకుంటారు.

గుడిసె(ఇంటి) కోలభాగంలో, కుండలు బోర్లిస్తారు, కుండపై బడిన చినుకులు దొర్లి, సులభంగా జారి, నీరు నిల్వకుండా జారిపోయి, గుడిసెను సురక్షితంగా కాపాడగలదని కుండ మీద నమ్మకంతో, ప్రతిగుడిసె కొనభాగంలో బోర్లించి ఉంచుతారు.

**జాజిచెక్కలపెట్టె** : ఇంటికి సంబంధించిన చిన్న వస్తువులను అందులో దాస్తారు.

**కుంపటి** : కోడి గుడ్లు పెట్టిన తర్వాత, అందులోనే పొదిగేటట్టుగాజేసి, పిల్లలు చేయిస్తారు.

**తాటిచీపురు** : తాటిబొందల నారతో అనువుగా వెడల్పు కుంచెలాగా తయారుజేసికొని, ఇంటా బయట శుభ్రంగా చిమ్ముకునేందుకు వాడుకుంటారు.

**ఈతాకుచాప** : తరతరాలుగా నేర్చుకున్న విద్య, ఈత ఆకులతో అల్లి, చాపలు నేర్పుగా తయారుచేస్తారు. ఇదొక వృత్తిగా స్త్రీలు, పిల్లలు తయారుజేసి అమ్ముకుంటారు. అవసరానికి ఒక చాపను ఇంట ఉంచుకుంటారు. పెండ్లి సమయాలలో ఆసాములు అవసరమైన చాపలను అల్లమని యానాదులకు 'ఆర్డర్సు' ఇస్తారు.

**గుంతరోలు** : గుడిసె లోపల నిట్టాడి పక్కన నేలపైన చిన్నగుంత త్రవ్వి కూలికివచ్చిన ధాన్యాన్ని దంచుకుంటారు.

**బండరాయి** : గుండ్రాయి – ఈ రెండు రాళ్ళు పచ్చడి, కారం నూరుకునేందుకు, పెద్దలనుండి వస్తూవున్న రాళ్ళను, గుడిసె కెదురుగా దగ్గరలో అమర్చి, వారసత్వంతో వచ్చిన ఆస్తిలా భావించి వాడుకుంటూ వుంటారు.

చెంచు, నడుముచుట్టూ ఎరుకలవారివలె చుట్టుకొనే దుప్పటిమడతలో అంబులను కత్తులను దోపుకుంటే, యానాది తాటికాయలు, ఆకులు నరకడానికి పనికివచ్చే గొరస కత్తులను మొలత్రాటిలో చెక్కుకుంటారు.

*'గిరిజన జగతి' - పొట్లూరి కృష్ణయ్య*

## యానాదులు - వృత్తులు

యానాదులు వ్యవసాయ కమతాలలో కాపలాదారులుగా, రైతుకూలీలుగా, ఇంట్లో పనిమనుషులుగా, చాపలు నేయడం, చేపలవేట, అడవిలోని చెట్లనుకొట్టి వంటచెరుకుగా అమ్మడం, సైకిల్‌రిక్షాలు తొక్కడం, చిత్తు కాగితాలను ఏరడం - ఇవి యానాదులు సహజంగాచేసే వృత్తులు. వీరిలో చల్లా యానాదులు మరింత వెనుకబడినవారు.

### చేపలవేట

ఈత తెలియనందున, వలలు కొనలేకపోయినందున సముద్రపుచేపలను తెచ్చుకొనరు. ఉదయముగాని, సాయంత్రముగాని చేపలుపట్టుటకు ఎత్తిన సమయం. వెన్నెలరాత్రులకన్న చీకటిరాత్రులే అనుకూలమని అతని తిరుగులేని తీర్పు.

'చేపలు మా యానాదులంతటి తెలివిమాలిన జీవాలు కావు. మావలె చన్నీళ్లలో మునగడానికి ఒప్పుకోవు. నులివెచ్చని నీళ్లలో వాటికి దేవలోకం. నీళ్లకు ఎదురీదడం అంటే వాటికి బహుకుశాలు' అని గిలిగింత పెట్టినట్లు పకపక నవ్వి మల్ల యిలా అంటారు. 'ఎండకు తట్టుకోలేక, మేము వలల అంచున్నే వేసిన చెట్లమండలను చాటువేసుకుందామని తుకుడీలు తుకుడీలుగా చేరుకొనే పిల్లచేపలు, మావలల్లోకి దూరుకొంటాయి; అట్లనే కదా! మేమూ పోలీసులు ఏసే వలల్లోపడేది. వాటి పాలిటికి యమకింకర్లం మేము;మా పాలిటికి యముళ్లు పోలీసోల్లు' అని దిగువ పెదవి విరస్తూ అన్నాడు. చేపలవేటల్లో యానాదులు వాడే వెలగల విసురువలలు కాక, చేవలలు, కొడుములు, ఊతలు, జువ్వలుకూడా

వారు వాడుతారు. జంతువులన్నిటిలోకి తెలివిమాలిన కుందేళ్లకు టార్చిలైటు చూపించి, నివ్వెరపడి నిలబడే నిరపాయకరమైన జంతువులను, ఏ ప్రయాసలేకుండ బుట్టలో వేసుకుంటారు. మోసపోయి వీండ్ల వలల్లో చిక్కుకొన్న చిలవలను, నీటికోళ్లను పట్టుకొని వాటి రెక్కలను విరిచి దబ్బనంతో గొంతులు కుట్టి దారానికి గుచ్చుకొన్నప్పుడు 'గనిమకాకరకాయలు' అని హేళనగా పిలిచే ఎండ్రకాయల కాళ్లు విరిచి వాటిని తాటాకుల సంచుల్లో వేసుకున్నప్పుడు, గనిమ కలుగుల్లో ఎలుకలు దాచుకున్న వడ్లకంకులతో తృప్తిపడక, వాటిని మినుకు మినుకుమని మెరిసేకండ్లతో బెదురుచూపులు చూస్తూ జాలిగొలిపే వాటి పిల్లలను సైతం, సకుటుంబంగాను, సపరివారంగాను అపహరించేటప్పుడు యానాదులు చూపించే కాఠిన్యము, కసాయివాని నిర్దయకు అవలీలగా మించిపోతుంది. 'అందుకనే మమ్మల్ని చీటాకులో (క్రిమినల్ ట్రైబ్సు ఆక్టు – నేరస్థ జాతుల నిర్బంధచట్టము) ఇన్నాళ్లనుండి పెట్టింది దేముడు' అని అంటారు.

ఎండిపోయే నీటిగుంతల్లో చేపల కదలిక జూచి, కనిపెట్టే స్వభావం పుట్టుకతో వచ్చిన కూసువిద్య. పక్కె పిల్లచేపలు పట్టేందుకు ఆలుమగలు కలిసి పనిచేయడం సాధారణ దృశ్యం. గతంలో రాత్రి పగలు తేడాలేకుండా రెక్కలు – ముక్కలు జేసికొని చెరువుకట్ట, కాలువగట్టులపైన ఊరికి దూరంగా గుడిసెలు వేసికొని కడు దుర్భర జీవితాలు గడిపేవారు. నేటి ఆక్వాసాగు ఫలితంగా కొంతమేర మెరుగు జీవనాలు సాగుచున్నవి.

**తిరుపతి డివిజన్ పరిధిలో అటవీ ఫలసాయ కొనుగోలు కేంద్రాలు :**

| జిల్లా | కొనుగోలు కేంద్రాల పేర్లు | కొనుగోలు వస్తువులు |
|---|---|---|
| నెల్లూరు | డి.జి.పేట, ఉదయగిరి, ఎస్.ఆర్.పురం, రావూరు మరియు వెంకటగిరి | తేనె, మారేడు గడ్డలు, |
| చిత్తూరు | పాకాల, చంద్రగిరి, భాక్రాపేట, చౌడేపల్లి, పెనుమూరు, పలమనేరు, కుప్పం, పెద్దఉప్పరపల్లి. | ముష్టిగింజలు, ఎండుఉసిరి, కొండగోగుబంక, |

# 2. యానాదుల జీవన చక్రం

**జనవరి** – గౌరమ్మ(గొబ్బెమ్మ) ఏడాది పండుగ చీప్‌లిక్కర్, ఈత–టెంకాయ కల్లు త్రాగడం, కోడికూర ఇష్టంగా తింటారు. సొంటి అన్నం తింటారు. పోలేరమ్మకు పెడతారు. చెంచమ్మ, అంకమ్మ, పుట్టాలమ్మ ఈ నెలలో అడవితేనె దొరుకుతుంది. గిరిజన కార్పొరేషన్ వాళ్ళకు అమ్ముతారు. పెద్దకలేగిపళ్ళు, కొండకలేగిపళ్ళు, ఊటిపళ్ళు దొరుకుతాయి. సంక్రాంతి పండుగరోజు, వేషాలుకట్టి మేళాలతో వాళ్ళ ఓనర్ల దగ్గరకు వెళ్ళి వాళ్ళను ఆనందపరచి కానుకలు స్వీకరిస్తారు. వ్యవసాయ పనులకు, కూలీ పనులకు వెళతారు (నాట్లువేయడం). ఏడాది పండుగలు పూర్తి అయిన తరువాత వలసలు వెళతారు(ఇటుక బట్టీలు, సవకతోపులు, రొయ్యల గుంటలదగ్గరకు, బంకగీత).

**ఫిబ్రవరి** – కలుపుతీయుట, శనగ తవ్వడం, సవక మొలకలకు నీరు పోయడం, నిమ్మకాయ కోతలు, చేపలవేట, ఈ నెలలోకూడా అడవి తేనె దొరుకుతుంది. ఉసిరికాయలు, మారేడుగడ్డలు, బంకగీత, కల్లు. కొడాలు, విసురుడు వలలద్వారా చేపలు పట్టడం. బేల్దారి పనులకు వెళతారు. పెయింట్ పనులకు వెళతారు.

**మార్చి** – మిరపకాయ కోతలు, మల్లెపువ్వుల కోతలు, శనగ పెరుకుట. మామిడి తోటలకు కాపలా వెళతారు. సవక నరకడం, మందులు కొట్టడం, వరిగడ్డి కట్టుట, చేపలవేట. శివరాత్రి రాత్రంతా సినిమాలు చూస్తారు. కనుపూరు జాతర, ముత్యాలమ్మ జాతర. బిక్కుపళ్ళు,

గారపళ్ళు, కట్టెలు అమ్మట, బంకగీత, కల్లు, మారేడుగడ్డ(ఎసెన్స్) తయారు చేస్తారు. సుగంధవేరు, నాగముష్ఠి, ఈసరేరు, సోంచెక్క (బాలింతలకి) మొదలగు వనమూలికలు తెచ్చుకుంటారు.

**ఏప్రిల్** – ఉగాది – వాళ్ళపెద్దలకు, కులదైవానికి బట్టలు పెట్టుకుంటారు. శ్రీరామనవమి పండుగరోజున చేయవలసిన సేవలన్నీ చేస్తారు. దేవాలయాలదగ్గర పిల్లలు ప్రసాదంకోసం ఉత్సాహపడతారు. కంకర కొడతారు, ఇసుక లోడుచేయడానికి వెళతారు. చేపలవేటకు వెళతారు. ఈ నెలలో సారపప్పు, ఈతపళ్ళు, కుంకుళ్ళు, మారేడు గడ్డలు, బిక్కుపళ్ళు, తేనెగడ్డలు, బంక, గొట్టిగడ్డలు దొరుకుతాయి.

**మే** – పెంచలకోన, నరసింహకొండ తిరునాళ్ళలో పెళ్ళిళ్ళు జరుపుకుంటారు, తాటికల్లు ఎక్కువగా తాగుతారు. కొంతమంది ఆడవాళ్ళుకూడా తాగుతారు. పనులకొరత ఎక్కువగా ఉంటుంది. ఇంటిదగ్గరే ఉంటారు. చెరువుల్లో పిల్లలు ఈతకొడతారు. పాలపళ్ళు, ఈతపళ్ళు, కుంకుళ్ళు, చింతకాయలు, చింతచిగురు, మారేడుగడ్డలు, కల్లు, ఈనెలనుండి జూలైవరకు జీవనం కష్టం.

**జూన్** – ఈ నెలలో ఉపాధిహామీ పని పెట్టాలి. పనులు తక్కువగా ఉండడం వల్ల ఎక్కువమంది ఖాళీగా ఉంటారు. మారేడుగడ్డలు, బంక, ఈతపుల్లలు దొరుకుతాయి. ఈదులు తెస్తారు. ఈత చాపలు అల్లుతారు.

**జులై** – ఈ నెలలో ఉపాధిహామీ పని పెట్టాలి. పనులు తక్కువగా ఉండడం వల్ల ఎక్కువమంది ఖాళీగా ఉంటారు. చిల్లగింజలు, బందారుఆకు తడికలు అమ్మటం. పండ్లు దొరకడం అరుదు.

**ఆగష్టు** – ఈ నెలలో ఉపాధిహామీ పని పెట్టాలి. పనులు తక్కువగా ఉండడం వల్ల ఎక్కువమంది ఖాళీగా ఉంటారు. నిమ్మచెట్లు త్రవ్వడం, ఎరువు పోయడం. వానలు మొదలవుతాయి.

**సెప్టెంబర్ –** శనగ పెరుకుళ్లు, తాటిముట్లు ఏరుకోవడం. వినాయకచవితి పండుగ. పనులు ఉండవు. అప్పులు చేస్తారు. దేవాలయాలదగ్గర ప్రసాదాల కోసం పిల్లలు ఉత్సాహం చూపుతారు.

**అక్టోబర్ –** పెళ్ళిళ్ళు చేస్తారు, దశరావేషాలు, సవక, జామాయిల్‌నాట్లు, మినుము చల్లుట, కంచెనాటుట, నెలలో సగం రోజులు ఇంటిదగ్గరే ఉంటారు. చాలామంది పస్తులుంటారు. పొలంపనులు నారువేయుట, కలుపు తీయుట, చెంగోరు.

**నవంబర్ –** దీపావళి పండుగ, పొలంపనులు, నారుపెరుకుట, గోంగూర, గెనివార పనులకు వెళతారు. ఈచుళ్ళు పట్టడం – అమ్మడం. తుఫానులు, వరదలు, గుడిసెలు పోగొట్టుకుంటారు, సరైన ఆహారం లభించదు. లోతట్టు ప్రాంతాలన్నీ ముంపునకు గురి అవుతాయి. ఆహారంకోసం పిల్లలను బిక్షాటనకు పంపుతారు. చేపలు, రొయ్యలు పడతారు.

**డిశంబర్ –** చలికాలం. పనులు దొరకడం కష్టం. నెలసరి – క్రిస్టమస్. నెలసరి రోజు గొబ్బిని నిలపడం. గొబ్బితట్టి డబ్బులు, బియ్యం దండుకుంటారు. తుఫానులు, పనులు దొరకవు, ఆహారం కొరత, వలసలుపోతారు. నెలసరి రోజు అడ్వాన్స్‌లు తెచ్చుకుంటారు.

*- ఎక్షన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్(ఎఆర్‌డి), గూడూరు.*

# 3. యానాదులను బానిసలుగా మార్చిన మన చరిత్ర

**యానాదుల వంటి తెగల జీవన విధానంపట్ల చిన్నచూపు :**

బ్రిటీషుప్రభుత్వము మన అనాది నీతులను మంటలో గలిపి, క్రొత్త నేరాల జాబితాను మనకు అంటగట్టినప్పటినుండి, ప్రతిది 'నాదా నీదా' అనే గీటురాతికి లోబడవలసి వచ్చినది. ఎవరూ కష్టించి పండించని చెరువు చేపలు, కప్పుతుంగలు, అడవికట్టెలు, చాలుచెట్ల, తోపు, పోరంబోకుల ఫలితాలు, ఈ పంచాయతీ రాజులు రాకమునుపు పేదసాద అనుభవించు చుండినపుడు, యానాదికి తిండి కరువే లేకుండెను. అతని సంసార బలగము బరువేకాకుండెను; అప్పటికి అతడు తిన్నది నాగజెముడుపండ్లు; నివసించినది కాలువకట్టన; త్రాగినది దొరువునీరు; కట్టినది పారవేసిన పరాయి కట్టుగుడ్డ. అట్టి నిరపరాధికి, నిష్కామకర్మికి, ఒకేసారి ఇద్దరు ఇల్లాండ్లు ఉండకూడదని, బొట్టుకట్టని స్త్రీతోడి కలయిక వ్యభిచారమని, ఏ పనిచేయక స్థిరనివాసము నోచుకోక, తిరుగుబోతుగా నుండుట ఎవరికి అపాయకరము కాకున్నప్పటికి శిక్షార్హమని, దిసమొలతో తిరుగుట నేరమని, గ్రామాన్ని వదలి మరో గ్రామానికి పోవడం పెద్దనేరమని, మొదలగు అనేక క్రొత్త నేరాలను అతని నొసటిపైన మనం వ్రాస్తే అది ఎవరి తప్పు?

## క్రిమినల్ ట్రైబ్ ఆక్ట్

ఇరవైనాలుగు సంవత్సరాల(1924-1948) బానిసత్వము యానాదులను భీరవులనుగా మార్చినందుకు క్రిమినల్ ట్రైబ్సు చట్టమే ముఖ్యకారణము. కనుపడ్డ యానాదికల్ల ఏదోవొక జీతంబత్తెంలేని పని కల్పించి, వెట్టిచాకిరి చేయించు

కొనుటకు అలవాటుపడిన పోలీసు ఉద్యోగులు, గ్రామ మునసబులు, అతని జీవిత సరళినే మార్పుచేశారు. ఆ విషఫలితాలు ఇంకను వారిని వెన్నంటుతూనే ఉన్నవి. ఇప్పటికి యానాదిని గ్రామం పేరు అడగండి, చస్తే చెప్పడు. తూర్పునాడనో ఉత్తరాదిఅనో దక్షిణాదిఅనో ప్రత్యుత్తరమిస్తాడు.

పోలీసులకు, అధికార్లకు ఏపేరు చెప్పితే యేమోనే అనే భయంచేతనే ఈ అవస్థఅంతా; ఈలోగా వ్యవధి కలిసివస్తుంది. ఆలోచించుకొని ఏదో ఒక జవాబు చెప్పవచ్చునని సి.టి.ఆక్టు బాధలకు నలిగి నుశిఅయిపోయిన ఈ మందభాగ్యుల నిరంతర ఆవేదన. ఇటువంటి సమాధానాలు ప్రశ్నించేవారి సందేహాలను బలపరుస్తాయి; కోపాన్ని రప్పిస్తాయి; చెంపదెబ్బలను వీపు గుద్దులను ధారాళముగా కురిపిస్తాయి. ఇట్టి ప్రశ్నోత్తరాలు ప్రశ్నించేవారి ఓర్పును జవాబుచెప్పే వాని వీపును చక్కగా పరీక్షించి, కొంతసేపటికి ఒక శృతికి తీసుకొనివచ్చి రాగాన పడదోస్తాయి. ఇటువంటి సమాధానాలు చెప్పడంలో యానాది ఉద్దేశ్యం తిన్నగా అడిగేవారి చేతుల్లోనుండి తప్పించుకొని బైటపడుతామనేకాని, మోసంచేస్తామని కాదు. విసిగిపోయిన పోలీసులు మర్దించిన తరువాత దెబ్బలకు తాళలేక వస్తువులను దాచిపెట్టిన స్థలాన్ని చూపెట్టుటకు యానాది అంగీకరిస్తాడు. ఒకటి రెండు స్థలాలకు తీసుకొనిపోతాడు. ఆవల చేతులు వెల్లికల వేస్తాడు. మళ్లీ దెబ్బలు తిట్లు, తిట్లుదెబ్బలు, ఈవిధంగా సాగిపోతుంది.

ఇటువంటి యమబాధలు స్వరాజ్యములోకూడ యానాదులకు పూర్తిగా తప్పిపోలేదు. పోలీసువారిని చూడగానే పరారి అయినాడని, తరిమి పొదల్లో పట్టుకున్నామని, అతనివద్ద కత్తి, నిప్పుపెట్టె దొరికినవని, తృప్తికరమైన సమాధానాలను ఇయ్యలేకపోయినాడని, నిర్ణీతమైన జీవనాధారము లేదని, జామీను కేసులను యానాదులపై పోలీసులు బనాయించడం ఇప్పటికి తప్పలేదు. అనగా పై లక్షణాలకు ఆటపట్టయిన పేదతనమే ఒక నేరముగా పరిగణించుటకు చట్టాలు అంగీకరించవన్నమాట! లేకుంటే ఎందరికి ఈ కాలంలో స్పష్టమైన జీవనోపాధి ఉన్నది? ఎందరు తృప్తికరమైన సమాధానాలను అడిగినపుడు మనలో

చెప్పగలిగియున్నాము? ఎవరికి తృప్తిని కలిగించవలెను? ఎందుకు? పై స్థితియొక్క న్యాయాన్యాయాలను, సత్యాసత్యాలను, యానాదుల దైన్యాన్ని గ్రహించి వారిని నిర్దో‘షులుగా నిర్ణయించి వదిలివేసే పోలీసు ఉద్యోగులలోను, న్యాయమూర్తుల లోను నిజాయితీ లేకపోలేదు. కాని వారి సంఖ్య అత్యల్పము!

సామాన్యముగా యానాదులు నిర్దోషులనుటకు ఇండ్లను, పైరులను, కుప్పలను కాయడానికి దాదాపు తెలుగుదేశపు రైతులందరు వారిని కుప్పకావిళ్లకు నియమించుకోవడమే ప్రబల నిదర్శనము. అన్ని జిల్లాలలోను గ్రామకావిళ్లు అన్నీ వారివే. ధనవంతుల ఇండ్లలో కూడ సేవకవృత్తికి కుదిరి నమ్మకాన్ని పొందిన స్త్రీ పురుష నౌకర్లకు లెఖ్ఖలేదు.

కనపడ్డ యానాదినల్లా ‘ఎక్కడినుండి వస్తున్నావు?’ఏ వూరికి పోతున్నావు? అనే ప్రశ్నలను ఎర్రటోపీ పెట్టుకున్న ప్రతి పోలీసు జవాను అడిగే కాలం పోయింది. స్వరాజ్యప్రభుత్వ ఉదారతవల్ల, రాష్ట్రమంతట వెలసిన ఆంధ్ర ఆదిమజాతి సేవాసంఘాల అవిరళకృషివల్ల యానాదులుకూడ ప్రభుత్వ నౌకర్లలో ప్రవేశించి ఉన్నతోద్యోగాలు సహితము సంపాదించుకొన్నారు. కాలచక్రం గిఱ్ఱున ఎదురు తిరిగింది. యానాదికి ఆత్మవిశ్వాసం ధైర్యం అంకురిస్తున్నది. సి.టి.ఆక్టు రద్దు అయినప్పటినుండి యానాదులు జైలుశిక్షలు అరుదైనవి.

**యానాది ఖైదీలకు విముక్తి**

ఆకాలంలో అనగా 1930 దాపులో వేలూరు, రాజమహేంద్రవరం సెంట్రల్‌జైళ్లలో పాకీపని చేసేవారు విడుదలై, బదులు ఖైదీలు క్రొత్తగా రాకపోయినపుడు, లోటు భర్తీ చేయుటకు చల్లాయానాదులు సి.టి. ఆక్టు ద్వారా జైళ్లకు అవసరమైన శిక్షలను పొందుతుండేవారు. ఇంటికన్న గుడి పదిలమనే నమ్మకంతో అటువంటి ఖైదీలు కూడ చేయని నేరాలకు అంతులేని శిక్షలను అనుభవించుచు ఒకవిధంగా ఊరట చెందేవారు. కొందరు జైళ్లనుండి బలిసి వచ్చేవారు. విడుదల పిమ్మట ఊళ్లకు సర్కారు ఖర్చుతో రవాణాఅయిన యిల్లిటపు ఖైదీలు రెండు మూడు నెలలవరకు పోలీసుల, జైళ్ల ప్రస్తావన వచ్చినప్పుడల్లా

చెరువుకట్టమీది చింతచెట్లక్రింద చేరిన, ఉన్న, కానున్న, సి.టి. ఆక్టు సభ్యులకు "నేను ఏలూరులో ఉండినపుడు" అని ప్రారంభించి జరిగిన జరగని కథలలో ప్రగల్భాలు చెప్పుకొంటూ నవ్విస్తుండేవారు. పై జైలు బాధలు పడలేకనే కప్పరాళ్ళతిప్ప (బిట్రగుంట) అనాది సెటిల్‌మెంట్‌నుండి వేలూరు జైలును అత్తవారిల్లుగా చేసుకొన్న 500 ఖైదీలు, శ్రీరాఘవయ్యగారు 1921 డిసెంబరు నెలలో జరిపించిన మొదటి జైలు సమ్మె జయప్రదంచేసి, జైలువార్డర్ల మోకాటి దెబ్బలు, బండచాకిరీ, అమానుషమైన బూతుతిట్లనుండి విముక్తి పొందినారు.

## ఆకలి దొంగలు

కన్నం వేయడంలో యానాది నిజంగా నేర్పరే, కాని ఇంటిలో ప్రవేశించిన తర్వాత వంటపాత్రలను సోదా చేసేంతవరకు, కడుపునిండా అన్నం తిన్నదాక, దాటిపొయ్యేమాట అతడు తలపెట్టడు. ఏ చోరీ కేసులోనైనా త్వరత్వరగా తిని వదిలి పెట్టిన విస్తరి కన్నం దొంగతనం జరిగిన యింటిలో ఉన్నట్లయితే ఆ నేరంతో యానాదివారికి సంబంధం ఉండితీరవలెననే పోలీసుల ఆచూకి అంచనా. యానాదులు నేరస్థులని తేల్చిన కేసులలో నాలుగింట మూడుపాళ్లు తిండిగింజలకు సంబంధించినవే.

## బనాయింపు కేసులు

ఈ మధ్యకాలంలో పోలీసుల చిత్తం వచ్చినంత, కేసుల్లో ధనవంతులు ముద్దాయిలుగా చిక్కినట్లయితే, ముందు జాగ్రత్తగల పోలీసులు తమ తమ "రాజ్యాలలో" చిక్కుబడియున్న దిక్కుమొక్కులేని యానాదులను ఒకరిద్దరిని కేసులో లంకించి, మిగతావారు నిర్దోషులని వదలివేయగా, నోరులేని యానాదికి శిక్షవేయించి కానిస్టేబుల్‌నుండి హెడ్‌కానిస్టేబుల్ గాను, తర్వాత సబ్‌ఇన్‌స్పెక్టరు గాను, ఆతర్వాత సర్కిల్‌ఇన్‌స్పెక్టరుగాను, చెప్పదగిన చదువుసంధ్యలు నోచు కోకున్నా, జిల్లా సూపరిండెంట్లవరకు బనాయింపుకేసుల గెలుపుమెట్లతో కట్టిపెట్టిన నిచ్చెనలపైకి పాకిపోయిన పోలీసు ఉద్యోగులకు లెక్కలేదు. ఆ విధంగా వందల కొలది యానాదుల భార్యలను గోడుగోడుమనిపించి పైకి పోయినవాడే పోలీసు

కొండయ్య. అతనంటే ఆ రోజుల్లో యానాదిజాతికి సింహస్వప్నం. పేరు చెప్పగానే పసిపిల్లలు యేడుపు నిలిపేవారు. కొండయ్య చచ్చినరోజు యానాదులు నెల్లూరు రంగనాయకులకు వందటెంకాయలు కొట్టినారు. ఒక యానాదికవి కొండయ్యమీద వ్రాసినపాట యిది.

కొండయ్య కొండయ్య పోలీసు కొండయ్య
పోకిరోడు కొండయ్య; పొంచి పొంచి చూస్తాడు;
పొగరుబోతు కొండయ్య ఎగిరి ఎగిరి కొడతాడు
నక్కలోడు కొండయ్య నక్కి నక్కి నడుస్తాడు
వగలమారి కొండయ్య వంగి వంగి మొక్కుతాడు
కొండయ్య కొండయ్య కొంపకూల్చె కొండయ్య

## చిట్లిపోయిన కుటుంబాలు

యానాది జైలుకు పోవడం ఈ ప్రపంచంలో తెగతెంపులు చేసుకొన్నట్లే. తాతలనాటి ఇండ్లస్థలంకాని, కట్టుకున్న ఇల్లుగాని, చేసుకున్న భార్యకాని, లేనివారికి విడుదల అయినపిమ్మట, వచ్చేది ఎక్కడికి? జైలు జీవితంలో అతనిని చూడవచ్చే వారే ఉండరు. కలుసుకున్న యిల్లాలు తన్ను, బిడ్డలను పోషించుకోలేక మరొక పురుషుని, మరొక గ్రామాన్ని, మరొక ఖామందును వెతుక్కుంటూ పోతుంది. తాను వుండిన గ్రామానికిపోతే పలకరించేవారెవరైనా ఉంటేకదా! ఒకపూట అయినా తిండిపెట్టేవారు అసలే వుండరుకదా! మళ్ళీ క్రొత్త సంసారం ఎవరితో? ఎక్కడ, ఎన్నాళ్ళకు? అవి అతన్ని బాధించే ప్రశ్నలు. ఆకలి, పోలీసుల ఎడబాయని నీడ, తోడియానాదుల నిరసన పోలీసులను తృప్తిపరచుటకు అన్నెం పున్నెం ఎరుగని పక్షులవంటి యానాదిని పట్టియిచ్చిన గ్రామస్థుల క్రౌర్యము, అతన్ని వేధించే బాధలు. “పాపం యెంకిటిగాడు మళ్ళీ యెన్నాళ్ళకు వచ్చాడయ్యా! యెంకయ్యా యాడనుండి, యెప్పుడు వచ్చావురా’ అని ఆప్యాయంగా ఎవరన్నా ముదుసలి యానాది పలకరిస్తే పలకరించవచ్చు గాని, వెంకటస్వామి కడుపుచూచి పిడికెడు అన్నంపెట్టే శక్తి ఆమెకు ఎక్కడిది?

విడుదలైన సంతోషం వెంకటస్వామికి ఉండనే ఉండదు. లోపల వేళకు గంజో అంబలో పోస్తుండేవారు. వెలుపల దానికికూడ కరువయింది. పోలీసులతో చెప్పుకొని చేయని నేరానికి చేసినట్లు ఒప్పుకొని, పాతనేరస్థుడైనందుకు రెండింతల శిక్షనుకూడ అనుభవించుటకు సమ్మతించి ఆకలిబాధ, నౌకరిలేని వ్యధ, తప్పించు కొందామనుకున్న వెంకటసామికి, ఒక్క కోర్కె మాత్రం సంకెలవలె బంధించి పోలీసుస్టేషన్‌దాక వెళ్ళినవానిని చేయిపట్టి లాగినట్లో, లేక స్టేషనునుండి మెడపట్టి నెట్టినట్లో అనిపించింది. జైలుకు పోలీసులు లాగుతుండినపుడు, కండ్లనీళ్ళు పెట్టుకొని వలవల ఏడుస్తున్న ఇల్లాలు కామి మొహం, అంతకన్నా ఈ ఎడబాటు రభసచూచి భయపడి, తనచాయ అదే చూపు చూస్తుండిన ఆరునెలల మొగచంటి బిడ్డ పోలుగాడి బిక్కమొహం కండ్లకు కట్టినట్లు కనపడ్డది. కామి కనపడనే కనపడదా? కనపడ్డా, పోలుగాడినైనా తనకు వదలిపెట్టదా? ఇద్దరు కనపడకపోతే – ఆనాటికే తాను, తన జైలు, జైలులో ఇటువంటి వేలకొలది దృశ్యాలను యాభై సంవత్సరాలనుండి చూస్తు, వందలకొలది ఖైదీలకు ఆశ్రయమిస్తూ, అందుకని పత్రికల్లో ప్రకటించుకోకుండ, జీవితకాలాన్ని జైలులోనే త్రోసిపుచ్చుతున్న నిష్కామకర్మ, తన రావిచెట్టు, ఉండనే ఉన్నాయి.

గత 40 సంవత్సరాలలో నెల్లూరుజిల్లాలో యానాది సంజీవి చేసిన ఖూనీ ఒకటంటే ఒకటే. అదీ సి.టి. ఆక్టు తనికీ నెపాన పోలీసు బీటు కానిస్టేబుల్, చూపరి అయిన సంజీవి భార్యకోసంవచ్చి, పెనిమిటిని వెలుపలికి ఏదో పనిచెప్పి పంపి, సుబ్బిని పట్టుకొనేటప్పటికి సుబ్బి అరిచింది. కేకవిన్న సంజీవి పరుగున వచ్చి చేతిలోవున్న గొరసకత్తితో పోలీసును గొంతుకోశాడు. కోర్టులో నిజాన్ని చెప్పి కండ్లనీళ్లు పెట్టుకున్నాడు. ఇంగ్లీషుజడ్జి జీవితఖైదు విధించారు. హైకోర్టులో ఆ శిక్షను రెండు సంవత్సరాలకు తగ్గించారు. వేలూరు జైలుకు తీసుకొనిపోతుండగా సుబ్బి ప్లాటుఫారం కటకటాలు పట్టుకొని "పోతున్నావా మామా!" అని పెద్దపెట్టున ఏడ్చింది; అదే సమయంలో అక్కడ ఇదంతాచూస్తూ, సంజీవికి ధైర్యం చెప్పుచుండిన యానాదిసంఘాల ప్రెసిడెంటు, అతనికి అందించిన ఐదు రూపాయలను, సుబ్బిచేతిలోపెట్టి, సంజీవి భోరునఏడ్చాడు. రైలుకొరకు కాచుకున్న

ప్రయాణీకులు, పోలీసులు కంటతడిపెట్టారు. ఇంతలో రైలు వచ్చి నిలిచింది. సంజీవి దగ్గరకు సుబ్బిని పోలీసులు రానిచ్చారు. ఇల్లాలి రెండుచేతులు పట్టుకొన్న సంజీవి భార్యకు దణ్ణంపెట్టి ఏడుస్తూ రైలు ఎక్కాడు. రైలుపొగ కనపడేవరకు రైలుకూత వినపడేవరకు సుబ్బి చూస్తూనే వుండింది.

మళ్లీ సంజీవి, సుబ్బి కలుసుకొన్నది హైకోర్టు తీర్పుచెప్పి శిక్ష రద్దుచేసిన మరునాడు. సంజీవి నెల్లూరు రైలుస్టేషనులో దిగి పాతగుడిసెకు బరబర పరుగెత్తాడు. సుబ్బిలేదు; గుడిసెకూడ లేదు. ఇరుగుపొరుగువారిని విచారిస్తే మరొకరిని కట్టుకున్నదని చెప్పారు. ఎక్కడ వుండేది ఆచూకీతేలలేదు. యానాదుల సంఘ నాయకులవద్దకు సంజీవి వెళ్లి చెప్పుకున్నాడు. వారు సుబ్బిని పిలువనంపి ఇద్దరిని ఒకటిచేశారు. చెడిన సంసారం కుదుటపడింది. పొరపడిన సుబ్బిని, సంజీవి సమక్షంలో యానాదుల ప్రెసిడెంటు అడిగాడు. “ఎందుకు మరొకణ్ణి కట్టుకున్నావు” అని; సుబ్బి చెమ్మగిల్లిన కనుదోయితో సిగ్గుపడి తలవంచుకొని, కుడికాలి బొటనవేలితో నేలమీద గీతలుగీస్తూ మెల్లగా అన్నది ‘బిడ్డల్ని కాపాడుకోలేక’ అని. యానాదిసంఘంవారు ఇద్దరికి క్రొత్తగుడిశె కట్టించియిచ్చారు. మళ్లీ కొన్ని సంవత్సరాలపాటు బండి సాగిపోయింది.

దౌర్జన్యానికి యానాదికి పొత్తు కుదరదు. కలుసుకున్న ఇల్లాలిని కొట్టే యానాదులు సకృతు. మచ్చుకు కూడ చిక్కరు. ఒకవేళ కోపాన్ని పట్టలేక, ఇతరులు ఎగతాళి చేస్తారన్న భయంతో, ఇల్లాలితో తగవులాడవలసినట్లు విధిలేక ఏర్పడితే, పండ్లు పటపటకొరికి, గ్రుడ్లు ఎఱ్ఱచేసి కఱ్ఱ పైకెత్తి ఒళ్ళంతా వణికించి కొట్టేటంత అఘాయిత్యము చేస్తాడేకాని ఆలిని తాకనేతాకడు. ఇక రాయిటింగులకు, నిరసన ఉత్సవాలకు, అల్లరిమూకలకు యానాదికి ఆమడల దూరం.

యానాదుల్లో జైలుశిక్షలు అందరికి ఒకనాడు పరిపాటే కాబట్టి, వాటిని అనుభవించిన వారియెడల చిన్నచూపు అంటూ వుండేదికాదు. “నీకు చీటాకు (సి.టి.ఆక్టుకు యానాదుల వాడుకపేరు) ఎప్పుడు పెట్టారు యాదగిరీ” అని ఒత్తులులేని పదాలకు ఒత్తులు సునాయాసంగా కలిపించే యాదగిరి “నా

బామ్మర్దిని గురించి వచ్చింది పంతులూ" అని కొంచం తలవంచి చెపుతాడు. అతని పెద్దకొడుక్కు, పోలీసు కొండయ్య ఆరునెల్లు వెట్టిచాకిరి చేయించుకొని, మొన్ననే ఇప్పించిన చెప్పులులేని కానిస్టేబుల్ పని ఇప్పించినందువల్ల ఉండవచ్చు కాని నౌకరి వచ్చిందాక యానాదినని, వచ్చినతర్వాత మొరకరినని, చెప్పుకొని కులాన్ని దాచిపెట్టే 'బుష్షర్టు' చొక్కాల నేటి సర్కారు యానాది గుమాస్తాలవలె, శిసలైన కాలువకట్ట యానాదులు చెప్పుకోరు.

కొన్ని సంవత్సరాలక్రితం పేరు రాగలిగిన పెద్ద కేసులను ఆస్తివంతులైన వారి మీద పెట్టినపుడు వారు ఒకవేళ వకీళ్లను ఏర్పాటుచేసుకొని తప్పించు కొంటారేమో ననే భయముతో, పోలీసులు ఒకరిద్దరు యానాదులను కూడ ముద్దాయిలుగా చేర్చుకొనేవారు. ధనవంతులు తప్పించుకొన్నా యానాదికి శిక్ష తప్పదుకదా! కేసు గెల్చినట్లు, పోలీసులకు పేరు వచ్చినట్లు.

యానాదులకు తమకై తాము కోర్టుకు ఎక్కవలసిన అవసరము జీవితంలో ఎన్నడూ ఉండదు. ఆస్థిలేని దరిద్రాన్ని మాత్రమే పంచుకొనే జాతిలో భరణం దావాలని, పంపకాల దావాలని, మాననష్టం దావాలని, ఆస్తినష్టం దావాలని కొట్టు తిట్టు దావాలని ఉండనే ఉండవు. తిట్టితే నవ్వేది, కొట్టితే కనుబొమలు చిట్లిస్తూ మెల్లగా దాటిపొయ్యేది మానవ ప్రపంచంలో యానాదులొక్కరే. కోర్టులతో అతనికి పనిలేదు.

# 4. యానాదులకై కృషిచేసిన వ్యక్తులు - సంస్థలు

**స్వర్గీయ శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య :**

నెల్లూరుకు చెందిన కీ.శే.శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు యానాదుల విషయమై లోతైన అధ్యయనం చేసారు. 1929లోనే కొందరు మిత్రులతో కలసి "ఆది, ఆంధ్ర ఉద్ధరణ సంఘం" పేరున కార్యకలాపాలను ప్రారంభించారు. యానాదులు ఇతర గిరిజనులు ఎదుర్కొంటున్న క్రిమినల్ ట్రైబల్ చట్టానికి వ్యతిరేకంగా 1937 ఫయిజ్‌పూర్ కాంగ్రెస్ మహాసభలో సి.టి.ఆర్. రద్దుకు తీర్మానం ప్రవేశపెట్టారు. 1946లో శ్రీ రాఘవయ్యగారి ప్రయత్నాలవల్ల మద్రాసు రాష్ట్రమంతటా 1947లో ఈ చట్టం రద్దు అయింది. 1952లో క్రిమినల్ ట్రైబ్స్ చట్టాన్ని మొత్తం భారతదేశమంతటా రద్దు చేయబడింది. 1962లో యానాదుల జీవనంపై ఆంగ్లంలో శ్రీ రాఘవయ్యగారు ఒక గ్రంథాన్ని వ్రాశారు. ఇప్పటికీ ఆ గ్రంథమే యానాదుల విషయమై ప్రామాణిక గ్రంథం. ఇదే గ్రంథం 1974లో వారు తెలుగులో వ్రాశారు. ఈ పుస్తకంలో చాలా భాగం ఆ గ్రంథం నుండే యథాతథంగా స్వీకరించాము.

**ప్రభుత్వానికి హెచ్చరిక :**

ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ ఉద్యమానికి కేంద్రస్థానమైన శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ల ఉద్యమాన్ని నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెక్కు చర్యలను గైకొన్నది. గిరిజనులకు తగు న్యాయాన్ని కల్పించడం. ఆ ప్రాంతాలను అన్ని విధాలా అభివృద్ధి పరచడం వాటిలో ముఖ్యమైనవి. ఆదివాసుల అంతరాత్మ అయిన శ్రీ రాఘవయ్య సహజంగానే అక్కడ ఏ మేరకు అభివృద్ధి జరిగింది. పరిశీలించడానికి

1970 నవంబరు రెండవ వారంలో వెళ్ళి కొన్ని ప్రాంతాలలో గిరిజనులతో కలిపి పర్యటించారు.

నక్సలైట్ నాయకులను. వారి కుటుంబాలను హింసిస్తున్న తీరును శ్రీ రాఘవయ్య ప్రస్థావిస్తూ ఏడేండ్లుగా విశాఖ జైలులో మ్రగ్గుతున్న గజపతి యెర్రెండుఇంటిని పోలీసులు నేలమట్టం చేశారని, దానిని ప్రభుత్వం వ్యయంతో పునర్నించవలెనని డిమాండ్ చేశారు. అతని భార్యను కూడా జైలులో నిర్బంధించారు. వారి ముగ్గురు పుత్రులకు దిక్కులేదు. వారిలొ ఒకతను జబ్బుపడ్డాడు.

అప్పటికి రెండు నెలల క్రితం 'ఎదురు కాల్పులు' పేర 'బొరి' కొండలలో పోలీసులు కాల్చి చంపిన శ్రీ ఆదిభట్ల కైలాసం కుటుంబం ఒకప్పుడు బాగా బ్రతికినదే అయినా ఇవ్వాళ దిక్కులేని వారయారు. అలాగే అక్కడే నిహతుడైన శ్రీ వెంపటాపు సత్యం భార్యలు అనాథలయారు. పంచాది శ్రీ కృష్ణమూర్తి భార్య నిర్మలను, అతని కుటుంబ సభ్యులను కూడా 'ఎదురు దాడు'ల పేర కాల్చివేశారు.

ఇట్టి మరి పెక్కు సంఘటనలను శ్రీ రాఘవయ్య ఉదహరిస్తూ, వీరందరిని రాజకీ ఖైదీలుగా పరగణించవలెనని స్పష్టీకరించారు. వారిని హంతకులుగా చూడరాదని పట్టుపట్టారు. మహాత్మ గాంధీ మరి పక్షం రోజులకు మరణిస్తారనగా స్వయంగా చెప్పినట్లు మరణ శిక్షలను రద్దుపరచవలెనని, అట్టి శిక్షలను యావజ్జీవ కారాగారవాస శిక్షలుగా మార్చవలెనని అభ్యర్థించారు.

ఇతర చోట్ల భూమిశిస్తులో భాగంగానే విద్యా నిధిని వసూలు చేస్తునట్లు అటవీ సంపద అమ్మకంలో కూడా గిరిజనాభివృద్ధి పన్నును విధిగా విధించవలెనని. తద్వారా పేపరు మిల్లువారి నుంచి, టేకు, వెదురు, కలప, అడవులలో దొరికే ఇతర అన్ని వస్తువుల ఎగుమతులకు, ఇట్టి సెస్సును విధించి, దానిని కఠినంగా అమలుపరచి గిరిజనాభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఆర్థిక వనరులను ఎంతైనా సేకరించదగునని ఆయన సూచించారు.

## యానాది నాయకత్వం

1924లో సి.టి.ఆక్టు క్రిందకి తేబడినప్పటినుండి ఎన్నో దిక్కులేని బాధలు అనుభవించిన ఈ జాతిలో సాహసవంతులు పుట్టకపోలేదు. నిమ్మళ్ల శేషయ్య అనాదినుంచి వెట్టిచాకిరి చేయించుకొంటు ఉండిన ఒక జమిందారుకు వెట్టిపనికి పోనీయకుండ వేయిమంది యానాదులను సమ్మె చేయించి, దాని ఫలితముగ తాను తన కుమారుడు, పందిని కాళ్లుకట్టి మోసుకొనిపొయ్యే విధముగా వీధుల్లో మోయబడి, జమిందారుచేత నలభై కర్రదెబ్బలు నఖశిఖపర్యంతం తిన్నాడు. యానాదిసంఘాల నాయకుల అండ చూచుకొని జమిందారును ముద్దాయిగా చేసి ఫిర్యాదుచేసి, వ్రాతమూలమైన ముద్దాయి యిచ్చిన క్షమాపణను సంతోషముగ అంగీకరించి అతనిని క్షమించి, అలవాటుగా రైతులచేతుల్లో యానాదులు అనుభవించుచుండిన యమబాధలను అంతమొందించి కీర్తి సంపాదించాడు.

చల్లా యానాది, కత్తి చెల్లమ్మ, 1937 నుండి 1939 వరకు సి.టి. ఆక్టును రద్దు పరిపించుటకు రాష్ట్ర యానాది సంఘము ఏర్పరచిన అనేక సభల్లో ధైర్యముగ ఉపన్యసించి, మద్రాసు హైకోర్టు జడ్జి శ్రీ భాష్యం అయ్యంగారి ప్రశంసను పొందింది. అంతేకాదు, తప్పతాగి తందనాలాడతున్న పెనిమిటిని పోలీసులకు పట్టి యిచ్చింది.

ఎట్టి సుబ్బయ్య దౌర్జన్యపరులగు రైతులను, పోలీసు ఉద్యోగులను ధి:క్కరించి కానీకూడా తీసుకోకుండ వందమందితో పెద్ద సంఘాన్ని సమకూర్చి సంఘసేవ చేశాడు. కాంగ్రెస్ ప్రసిడెంటు ధేబరు ప్రశంసను పొందాడు. రిక్షా, చేబండ్లను లాగుచు జీవించుచుండిన చొక్కా సుబ్బయ్య యానాదులను సంఘటిత పరిచి గాంధిగారి వ్యక్తి సత్యాగ్రహ ఉద్యమంలో తొమ్మిదిమాసాల జైలుశిక్ష అనుభవించి, రాష్ట్రానికంతటికి ప్రథముడుగా కృష్ణ జన్మస్థానాన్ని 1940లో ప్రవేశించాడు. కల్మ'మెరుగని కాంగ్రెస్ భక్తుడైనాడు. తరువాత 15సంవత్సరాలు సంఘసేవచేసి స్వర్గస్థుడైనాడు.

ఊటుకూరు కోటయ్య నెల్లూరుజిల్లాలో సి.టి.ఆక్టు బాధలకు మొదటిబలి.

ఈ అమానుష చట్టాన్ని ధి:క్కరించి కారాగృహాన్ని తప్పించుకొని గ్రామాధికార్లను స్థానిక పోలీసు ఉద్యోగుల మీదను మెటికలు విరిచి పరిహసించిన మొదటి మేటి. పరిసరప్రాంతాల యానాదులు, రైతులు అతని పేరును ఇంకా మరువలేదు.

వేణుంబాక రామయ్య సి.టి.ఆక్టు బాధలను నివారించుటకు రాష్ట్ర యానాదిసంఘం చేసిన ప్రథమ ప్రయత్నాలకు సహాయపడి భక్తిశ్రద్ధలతో ఉద్యమ విజయానికి పాటుపడ్డ ధీరుడు, సౌమ్యుడు నీతిపరుడు.

యానాదుల విముక్తి ఉద్యమము స్వరాజ్య పోరాటంలో ఒక ముఖ్యమైన భాగము. మొదట ఆంధ్రరాష్ట్ర యానాది సంఘము (1927) తరువాత యానాది అభివృద్ధిసంఘము (1937) అటుతర్వాత ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవాసంఘము (1948) యానాదులకు, ఎరుకలవారికి, సుగాలీలకు, బహువిధములైన జీవనోపాయాలను, దైనిక వసతులను, సంఘీభావాన్ని కల్పించి వారికి ఆదుకొన్నవి. నేరస్థులనే నిందను వారినుండి తొలగించినవి. పదిమందిలో తలయెత్తుకొని తిరుగుటకు కన్నతల్లివలె అండగా నిల్చి కాపాడినవి. సంఘములో గౌరవస్థానాన్ని వారికి సంపాదించినవి. భారతదేశానికంతకు ప్రప్రథమయిన సి.టి. ఆక్టు నుండి విముక్తిపొందిన యానాది, ఎరుకల, సుగాలీలపైన కర్కోటకులైన పోలీసు ఉద్యోగులు బనాయించిన సుమారు 500 దావాలను ఉచితముగా వాదించి వారిని గట్టెక్కించినవి.

**పొన్నలూరి రమణమ్మ - స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్త :**

నెల్లూరు జిల్లా - ఇందుకూరుపేట మండలము, పున్నూరు మూలపాడు సంఘ వాస్తవ్యురాలు, వాక్పటిమగల ధీరవనిత. గుంటూరుజిల్లాలో తిరువీధుల సాంబయ్య, పొట్లూరి చెంచయ్య, అల్లూరు కల్లయ్య, పులుగు జాలయ్య, పొన్నలూరి లక్ష్మయ్య, కొత్తపల్లి రామకృష్ణయ్య, లాలూనాయక్, దేవరకొండ హనుమంతరావు, హనుమయ్య, పాలపర్తి వీరయ్య, చదల జానకి రామారావు, కీ.శే.శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య పంతులుగారితో కలిసి సేవ చేసినవారు.

శ్రీ పొట్టి శ్రీరాములుతో పాటు యువకుడు 'పొట్లూరి నాగేశ్వరరావు' అమరుడై యానాదులకు గుర్తింపు తెచ్చాడు.

## యానాది దేహదారుఢ్యం

1938 సం॥ము కాలంలో నెల్లూరుజిల్లాలో కొద్దిపాటి చదువుతో, దేహదారుఢ్యంగల యానాదులకు – తెల్లదొరలు రిజర్వు–పోలీస్ శాఖలో అనేక మందికి కానిస్టేబుల్స్‌గా ఉద్యోగాలు సమకూర్చారు. అందులో కొమరగిరి గురవయ్య రిజర్‌లో సార్జంటు మేజర్‌గా పనిచేశారు. రిజర్వేషన్ లేనికాలంలో యానాదులు చిన్నచిన్న పోలీస్ ఉద్యోగులుగా అనేకమంది చేశారు. నెల్లూరుజిల్లాలో పెద్దపెద్ద జమిందార్లుగా సంస్థానంలో వందల ఎకరాల పొలం సాగుచేయిస్తూ, పుట్లధాన్యం పండించగల యానాది దిట్టలు– రెడ్డిగారి "తలమనషులు"గా పేరొందినవారు – 1) అల్లూరుగ్రామంలో చలంచర్ల లక్ష్మీనర్సు, 2) చలంచర్ల నరసింహ్మం, 3)ఇందుకూరు పేట గ్రామంలో బూదూరు చెంచయ్య. 10 పుట్ల ధాన్యం ఒక్కడే 10 మంది అందించే పనులను అందిస్తూవుంటే తాటితో అందుకొని, ఒకేదెబ్బతో పిడిపాటం కొట్టి, పొద్దుపొడుపుతో ప్రారంభించి పొద్దుగూకేలోపల 10 పుట్లు వడ్లు కొట్టి సాధించిన యానాది ఘనుడు, 10 సవర్ల బంగారు కంకణం – బుచ్చిరెడ్డిగారి చేతులమీదుగా పొంది, ట్రాక్టరుపై ఊరేగిన యానాదులలో దిట్ట.

# 5. యానాదులు - ఆరోగ్యం

**అలవాటుకాని కొత్త వైద్యసౌకర్యాలు**

**టీకాలు** : చిన్నపిల్లలు పుట్టినప్పటినుండి ఏఏటీకాలు వేయించాలో తెలియక వేయించడంలేదు. అదికాకుండ టీకాలు వేయించు కుంటే పిల్లలకు జబ్బులు వస్తాయని భయం వుండడంవలన కూడ టీకాలు వేయించడంలేదు. ప్రభుత్వపరంగా కూడా సరైన అవగాహన కల్పించలేకపోవడం అంటే క్రిందిస్థాయికి వెళ్ళి టీకాలమీద అవగాహన కల్పించకపోవడం, స్థానికంగా వున్న అంగన్‌వాడి సెంటర్లు సక్రమంగా, పూర్తిగాకూడా లేకపోవడం కారణాలు.

**కాన్పులు** : 70 మంది గర్భవతులలో 50 మంది వరకు సాధారణ కాన్పులు జరుగుతున్నాయి. 20 మందికి మాత్రమే ఆపరేషన్ కాన్పులు జరుగుతున్నాయి. ఆపరేషన్ చేయించుకోవడంవలన కూలిపనులు చేసుకోలేకపోతున్నారు.

**సాధారణవ్యాధులు** : రక్తపోటు, చక్కెరవ్యాధులు కూడ కొందరిలో వున్నాయి. ఇది కూడ అవగాహన లేకపోవడం కారణంగా పక్షవాతంక్రింద వస్తున్నాయి. వీరిలో కొందరికి వంశపారంపర్యంగా కూడ వస్తున్నాయి.

**3. ఆరోగ్యం :** నెల్లూరు జిల్లాలో ఉన్న గిరిజన తెగలలో యానాదులు అత్యధికంగా వున్నారు. వీరిలో చాలామంది నిరక్షరాస్యులు. ఆరోగ్యంపై అవగాహనలోపం ఉంది. ఎక్కువగా నాటువైద్యం, మంత్రాలు, తాయితులు ఉపయోగిస్తారు. చాలా వరకు వీరి పరిసర ప్రాంతాలలో వున్న వృక్షాల నుంచి ఉపయోగపడే మూలికలను ఉపయోగిస్తారు. ఇప్పుడిప్పుడే స్థానికంగా వున్న వైద్యశాలలకు వెళ్ళుతున్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు

**1) రక్తహీనత :** చాలా మంది వరకు రక్తహీనతతో బాధపడుతున్న వారు ఎక్కువగా వున్నారు. దీని కారణంగా కాళ్ళు చేతులు వాపు రావడం జరుగుతున్నాయి. దీనికి కారణం సరైన ఆహారం లేకపోవడం. 100 మందిలో సుమారు 50% మంది 5%కన్న తక్కువ రక్తంతో హాస్పిటలుకు వస్తున్నారు.

**2) కిడ్నీ, లివర్ సమస్య :** ప్రతి గిరిజన కాలనీలో తాటికల్లు దుకాణాలు వున్నాయి. దీనిని అమ్మేవారు కల్లులో మత్తుకోసం అనేక రసాయన పదార్థాలను కలుపుతారు. ఈ పదార్థం వలన లివర్ మరియు కిడ్నీలు పాడైపోతున్నాయి. ఈ సమస్య వారు గుర్తించేలోపే వ్యాధి తీవ్రంగా ఉంటుంది. దీనికి తోడు గ్యాస్ట్రిక్ సమస్య కూడా తోడవుతుంది. దీనితో అనేకమందికి ఆపరేషన్ చేయవలసి వస్తుంది. సుమారు 100 మందిలో 25% మంది ఈ విధంగా బాధపడుతున్నారు. కల్లు త్రాగడం కారణంగా లివర్ వ్యాధి కామెర్లుగా మారుతున్నాయి. వాటికి వారు స్థానిక వనరులతో వైద్యం చేస్తారు. వాటికి తగ్గదు ఫలితం మరణిస్తున్నారు. ఇది ఎక్కువ పురుషులలో వస్తున్నాయి.

**3) బాల్యవివాహాలు** యానాదులలో ఎక్కువగా 12 సం॥ నుంచి 15 సం॥లోపే పెళ్ళిళ్ళు చేస్తున్నారు. వారిలో పెళ్ళిళ్ళు వయస్సు తెలియకపోవడం. అదేవిధంగా మగ, స్త్రీల మధ్య కూడ వయస్సు చాలా తేడా వుంటుంది. స్త్రీల వయస్సు తక్కువగా వుండుట, స్త్రీలలో రక్తహీనతవలన కాన్పులు చాలా కష్టంగా వుంటున్నాయి. దీనితో పిల్లలు కూడా అనారోగ్యంగా పుట్టుతున్నారు. చాలామంది పిల్లలకు సరైన వైద్యం లేక చనిపోతున్నారు. మహిళలలు గర్భవతులు అయినప్పటి నుంచీ డాక్టర్స్‌కి చూపించడం లేదు. అందువలన వారిలో లోపాలను గుర్తించలేకపోతున్నారు. చాలావరకు ఇంటి దగ్గరే కాన్పులు చేస్తున్నారు. 100 మందిలో 30% మంది మాత్రమే హాస్పిటలలో కాన్పులు జరుగుతున్నాయి.

**4) టీకాలు :** చిన్న పిల్లలు పుట్టినప్పటి నుంచి ఏ ఏ టీకాలు వేయించాలో తెలియక వేయించడం లేదు. టీకాలు వేస్తే పిల్లలకు జబ్బులు వస్తాయని మూడనమ్మకం వుండడం వలన కూడా టీకాలు వేయించడం లేదు. ప్రభుత్వపరంగా కూడా సరైన అవగాహన కల్పించలేకపోడం అంటే క్రింది స్థాయికి వెళ్ళి టీకాలు మీద అవగాహన కల్పించకపోవడం స్థానికంగా ఉన్న అంగన్‌వాడి సెంటర్లు సక్రమంగా లేకపోవడం, పూర్తిగా కూడా లేకపోవడం కారణం.

**5) సాధారణ వ్యాధులు :** రక్తపోటు, చక్కెరవ్యాధులు కూడా కొందరిలో వున్నాయి. ఇది కూడా అవగాహన లేకపోవడం కారణంగా పక్షవాతం క్రింది వస్తున్నాయి. వీరిలో కొందరికి వంశపారంపర్యంగా కూడా వస్తున్నాయి.

పైన తెలిపిన సమస్య ఇక్కడ యానాదులలో ఎక్కువగా వున్నాయి.

**నివారణ చర్యలు :**

యానాదులు తినే ఆహారంలో పోషక పదార్థాలు, పరిశుభ్రత తక్కువ వారు వరి బియ్యాన్ని, కాయకూరలను, దుంపలను ఎక్కువగా ఆహారంగా స్వీకరిస్తారు. వీరు నివసించే కాలనీలకు దగ్గరగా పోషక పదార్థాలను అందించే (న్యూట్రీషన్ డే కేర్ సెంటర్స్) ను ప్రారంభించాలి.

వైద్యానికి సంబంధించి యానాదుల కాలనీ వరకు వెళ్ళి అవగాహన కల్పించాలి

ప్రతి 5 కి.మీ. పరిధిలో యానాదులు నివసించు ప్రదేశాలలో ప్రత్యేకంగా ఆరోగ్య కార్యకర్తలను నియమించాలి.

కాలనీలలో వుండవలసినన్ని అంగన్‌వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. కొన్ని కాలనీలలో పూర్తిగా లేవు. కొన్ని కాలనీలలో పిల్లల సంఖ్యకు తగ్గ అంగన్‌వాడీ కేంద్రాలు లేవు.

ప్రీ ప్రైమరీ విద్యాకేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలి.

వారికి అర్థమయ్యేవిధంగా అవగాహన కల్పించాలి.

# 6. యానాదులు - విద్య

**10 తరగతి వరకు తప్పనిసరి విద్య - విద్యపై ఆసక్తిని పెంచటం :**

10వ తరగతి వరకు యానాది బాలబాలికలందరూ తప్పనిసరిగా చదువుకునేటట్లు తల్లిదండ్రులకు నచ్చజెప్పాల్సిన అవసరం ఉంది. యానాది కాలనీలకు దగ్గరగా ఉండే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఈ పని చేసేట్లు ఒక పథకాన్ని రూపొందించాలి. తమ తమ పాఠశాలల్లో యానాది విద్యార్థులు ఎంత మంది చేరుతున్నారు. డ్రాప్‌ఔట్స్ సందర్భంగా ఉపాధ్యాయులద్వారా గ్రామంలోని సామాజిక కార్యకర్తలు సంస్థలద్వారా చేయవలసిన ప్రయత్నాలపై ఒక విధానాన్ని పథకాన్ని రూపొందించాలి. ఈ జిల్లాల్లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో తగు సంఖ్యలో యానాది విద్యార్థినీ విద్యార్థులు ఉండునట్లు చూడాలి.

**సింహపురి విశ్వవిద్యాలయం-యానాదులపై పరిశోధనలకు ప్రాముఖ్యత :**

ఈ మధ్యకాలంలో నెల్లూరులో సింహపురి విశ్వవిద్యాలయం ప్రారంభంకావడం సంతోషకరం. నెల్లూరులో గణనీయంగా నివసిస్తూ అత్యంత వెనుకబడిన యానాదుల విశిష్ట జీవనశైలి వారి వెనుకబాటుతనం వారి అభివృద్ధికి చేయవలసిన ప్రయత్నాలు వారికవసరమైన విద్యావిధానం ఇటువంటి అంశాలపై విశ్వవిద్యాలయంలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. సోషియాలజీ విభాగాన్ని ఏర్పాటుచేసి పై అంశాలపై పరిశోధనలకు ప్రాముఖ్యతనివ్వాలి.

**వృత్తి శిక్షణ :**

10వ తరగతి అనంతరం వారిలో గల ప్రతిభను గుర్తించి ఉన్నత చదువులకోసం ప్రత్యేకంగా వసతులు కల్పించాలి. ప్రతిభ తక్కువగాఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ వంటి సాధారణ చదువులకోసం ప్రోత్సహించడంకాక వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడంకోసం ఏర్పాటుచేయాలి. వీరి మానసిక స్థాయి స్వభావం దృష్టిలో ఉంచుకొని వృత్తి శిక్షణా కేంద్రాలను ప్రారంభించాలి.

యువకులకు సెక్యూరిటీగార్డులు, ఆటోడ్రైవర్లు, కారు డ్రైవర్లుగా తర్ఫీదు.

బాలికలకు ప్రాథమిక ఆరోగ్యము, ప్రాథమికవిద్య, అంగన్‌వాడీలుగా తర్ఫీదు సంబంధ అంశాలపై శిక్షణా తరగతులు.

గ్రామీణ యువకులకు గ్రామాలలో సహజంగా లభించే వైద్యానికి ఉపయోగించే మందుమొక్కల గుర్తింపు, పెంపకం.

**గమనించదగు కొన్ని వివరములు :**

నెల్లూరుజిల్లాలో 24 ప్రాథమిక పాఠశాలల్లో గిరిజన విద్యార్థులలో 351 మంది బాలురుకాగా, 321మంది బాలికలు. అంటే ప్రాథమిక విద్యలో బాలురుతో సమానంగా బాలికలు ప్రాథమిక పాఠశాలలకు హాజరవుతున్నారు.

**గిరిజన సంక్షేమ వసతి గృహాలు (3-10వ తరగతి వరకు) :**

నెల్లూరు జిల్లాలోని 18 గిరిజన బాలుర వసతి గృహాలలో 1800 బాలురకు అవకాశం ఉండగా 1251 మంది బాలురు మాత్రమే వసతి గృహాల్లో ఉంటున్నారు.

7 గిరిజన బాలిక వసతి గృహాలలో 750 మంది విద్యార్థినిలకు అవకాశముండగా 757 మంది విద్యార్థినులు ఉంటున్నారు. అంటే బాలికలు వసతి గృహాలలో చదువుకోవడం కోసం ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తోంది.

గిరిజనులల్లో విద్యాశాతం పెంచడానికి గురుకులాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో 284 గురుకులాలు ఉండగా నెల్లూరుజిల్లాలో ఐ.టి.డి.ఎ. పరిధిలో 6 గురుకులాలు పనిచేస్తున్నాయి.

❖ క్రింది గణాంకాలు పాఠశాలల్లో యానాదుల సంఖ్య ప్రవేశం వివరాలు తెలియ పరుస్తాయి. చాలాచోట్ల ముఖ్యంగా హైస్కూలు స్థాయిలో సీట్లు ఎక్కువగా ఉన్నా నిండడం లేదు. ప్రయత్నంచేస్తే ఈ సంఖ్య పెంచవచ్చు. అందువల్ల చిన్నతనంలో వివాహాలు తగ్గుతాయి.

| క్ర.స. | గ్రామము | మండలం | తరగతులు | ఉండదగు విద్యార్థులు | ఉన్న విద్యార్థులు |
|---|---|---|---|---|---|
| 1. | చిట్టేడు | కోట | 3–10 | బాలురు 640 | 618 |
| 2. | సోమశిల | ఆత్మకూరు | 3–10 | బాలురు 640 | 277 |
| 3. | సి.ఎస్.పురం | కొడవలూరు | 5–10 | బాలికలు 480 | 478 |
| 4. | గూడూరు | గూడూరు | 1–5 | బాలికలు 150 | 136 |
| 5. | చిట్టేడు | | ఇంటర్ | బాలురు 340 | 195 |
| 6. | సి.ఎస్.పురం | కొడవలూరు | ఇంటర్ | బాలికలు 230 | 206 |

# 7. యానాదులకోసం పనిచేస్తున్న సంస్థలు

**గిరిజన (యానాది) సంఘాలు**

1. యానాది సేవా సంఘం, నెల్లూరుజిల్లా
2. యానాది అభివృద్ధి సేవా సంఘం
3. యానాది సమానత
4. ఆంధ్రప్రదేశ్ యానాది సేవా సంఘం
5. ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతుల సేవక్ సంఘ్
6. ఆంధ్రప్రదేశ్ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం

## ఉన్నతోద్యోగాలలో యానాదులు

1. శ్రీ మేలిక పెద వెంకటేశ్వర స్వామి, యం.ఎ., ఐ.ఆర్.ఎస్. కస్టమ్స్ & సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్. (రిటైర్డ్). డిప్యూటీ కమిషనర్.
2. ఎండ్ల శ్రీధర్, ఐ.ఎ.ఎస్. జె.సి., హైదరాబాద్
3. మేకల వెంకటేశ్వర్లు, అక్కౌంటెంట్, కమర్షియల్ డిపార్ట్‌మెంట్
4. జావగుంట వెంకటేశ్వర్లు, ఐ.ఎ.ఎస్. టి.డి., డిపార్ట్‌మెంట్
5. చేవూరి సుబ్బారావు. టి.వి. డైరెక్టర్, న్యూఢిల్లీ
6. రాకూరి సుబ్బారావు ఎస్.సి., కార్పోరేషన్
7. యాకసిరి వెంకటేశ్వర్లు, ఐ.టి.డి.ఏ. నెల్లూరు
8. కొమటగిరి నందకుమార్, బి.టెక్ సూపరింటెండెంట్ ఇంజనీర్, నెల్లూరు
9. నిమ్మల దశరథ రామయ్య, డి.యం. & హెచ్.ఒ
10. కె. పద్మావతి, డి.యం.& హెచ్.ఒ.
11. పొట్లూరి శ్రీనివాసులు, రైల్వే డిపార్ట్‌మెంట్
12. మాణికల ఏడుకొండలు, ఐ.ఆర్.ఎస్. రిటైర్డ్
13. కె. ఆదిశేషయ్య, ఆంధ్రబ్యాంక్

# 8. సమగ్రాభివృద్ధికి చేపట్టవలసిన విధానాలు - కార్యక్రమాలు

**సామాజిక నాయకత్వ శిక్షణాశిబిరాలు :**

యానాదులు నెల్లూరు ప్రకాశం, చిత్తూరు లాంటి అన్నివిధాలా అభివృద్ధి చెందిన జిల్లాల్లో శతాబ్దాలుగా జీవిస్తున్నా వారిలో ఇప్పటికీ బెరుకుతనం పోలేదు. తమ సమస్యలగోడు చెప్పుకొనే అలవాటు కలగలేదు. పదిమంది కలసి యానాది ప్రజల అభివృద్ధికి ప్రయత్నం చేయాలనే కోరిక ఉన్నవారు మనకు యానాదులలో తక్కువ కనబడతారు. తరతరాలుగా యానాదుల ప్రవృత్తి స్వభావాలను గుర్తించి యానాది పురుషుల, స్త్రీలలో నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి వారి నాయకత్వ లక్షణాలను బలోపేతం చేయడంకోసం ప్రతి ఆరునెలలకోసారి శిక్షణాతరగతులను నిర్వహించాలి. అనేక చోట్ల మహిళలు చురుకుగా ముందుకు వస్తున్నారు. చదువులు పొంది ఉద్యోగాలుచేస్తూ, కొంతమేరకు ఆర్థికాభివృద్ధిని సాధించిన యానాది ఉద్యోగస్తులు వీరి అభివృద్ధికోసం కృషిచేయడంలేదు. కనుక చదువుతో నిమిత్తం లేకుండా గ్రామీణ ప్రాంతంలోని కాలనీలలో నివసిస్తున్న వ్యవసాయం ఇతర వృత్తుల్లో కొనసాగుతున్న యానాది పురుషులు, స్త్రీలకు ఈ సామాజిక నాయకత్వ శిక్షణా తరగతులను నిర్వహించాలి. వీరిద్వారా యానాది ప్రజలందరి ఉన్నతికి పథకాలను రూపొందించాలి.

**యానాదులకు ప్రత్యేక చట్ట సభలలో ప్రాతినిథ్యం :**

షెడ్యూల్డు తెగల రాజకీయ రిజర్వేషన్ల కారణంగా జిల్లాల్లో అనేకమంది వివిధ గిరిజన తెగలకు చెందినవారు సర్పంచులుగా, యం.పి.టి.సి. సభ్యులుగా జెడ్.పి.టి.సి. సభ్యులుగా ఎన్నిక అవుతున్నారు. సహజంగా వీరిలో ఎక్కువమంది యానాదులే. యానాదులు స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన అనంతరం వారి స్వభావరీత్యా స్వతంత్ర నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. ఆ గ్రామంలోని గ్రామ రాజకీయ పెద్దలు ఎన్నికైన యానాది ప్రజాప్రతినిధులను

ముందుంచి వారే పరిపాలన కొనసాగిస్తున్నారు. ఈ దృష్ట్యా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికైన యానాది తదితర గిరిజన షెడ్యూల్డు కులాల ప్రజాప్రతినిధుల సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి ప్రాముఖ్యతనివ్వాలి. ఎన్నికైన ఈ ప్రజాప్రతినిధులకు తాము చేయాల్సిన విధులపై తర్ఫీదునివ్వాలి. నియమితంగా వీరికవసరమైన ప్రజా పరిపాలనలో సహాయసహకారాలను అందించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థను చేయవలసి ఉంది.

**యానాది ఎంప్లయిమెంట్ ఎక్స్ఛేంజ్ - తర్ఫీదు కేంద్రం :**

యానాదులలో ఉన్నతవిద్యను పొందినవారు అంతంతమాత్రమే హైస్కూలు ఇంటర్ స్థాయిలోనే అనేకమంది వివిధ కారణాలవల్ల చదువు మానేస్తుంటారు. మిగిలిన ప్రజలతో సమానంగా పోటీచేయగలిగిన మానసిక సమర్ధత వీరిలో అంతంత మాత్రమే. డిగ్రీ, పీ.జి., ఇంజనీరింగ్, వంటి ఉన్నత చదువులు ఏదోవిధంగా పూర్తిచేసినా చదువుకుతగ్గ స్థాయిలేని కారణంగా పోటీలో పొందడం కష్టంగా ఉంది. ఒక ప్రక్క గిరిజనులకోసం కేటాయించిన ప్రభుత్వ ఉద్యోగాలు అర్హులైన వ్యక్తులు లేక ఖాళీగా ఉంటున్నాయి. ఈ స్థానాలను ఇతర గిరిజనులు ఆక్రమించుకుంటున్నారు. తమ విద్యకు తగిన ఉద్యోగాలు దొరకక చిన్న చిన్న ఉద్యోగాల్లో చేరుతున్నారు. బీ.టెక్ పూర్తిచేసిన ఒక యానాది యువకుడు ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇలాంటి ఉదాహరణలు ఎన్నో. యానాది ఐ.టి.డి.ఎ., యానాదులలో అభివృద్ధి చెందినవారు, ఇతర సామాజిక కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగాలలో ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి, వాటి సమాచారాన్ని నిరుద్యోగ యానాది యువతీ యువకులకు తెలియజేస్తూ ఆ ఉద్యోగాలను వారు పొందడానికి అవసరమైన తర్ఫీదునిచ్చే వ్యవస్థలను ఏర్పాటుచేయాలి. అప్పుడే యానాది విద్యావంతులు ప్రభుత్వ ఉద్యోగాలను పొందగల్గుతారు.

**అంతర్ వివాహాలతో యానాది స్త్రీల అగచాట్లు :**

ఇతర కులాలతో వివాహాలు జరిగి బిడ్డలుపుట్టినతర్వాత యానాదిస్త్రీలను, వదిలేస్తున్నారు. దానికి ప్రభుత్వంవారు పారితోషికాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు.

బిడ్డలకు తండ్రినిబట్టి ST రిజర్వేషన్ కల్పిస్తున్నారు. తండ్రి ఇతర కులస్థులై, ఇంటిపేరు మారినందున ఇంటిపేర్లనుబట్టి – తండ్రి వేరే కులస్థుడైనందున బిడ్డలకు రిజర్వేషన్ కల్పించుటలో – గిరిజన సంక్షేమశాఖ అంగీకరించుట లేదు.

ఇతర కులస్తుడితో యానాదిస్త్రీ – కులము మారుటకు చట్టాలు ఒప్పుకోనందున ఈ సంకోచంతో, భార్యగాఉన్న యానాదిస్త్రీని వదిలి, ఇతర కులస్థుడైన భర్త – తనకు పుట్టిన బిడ్డలను, భార్యను వదలి – వేరేభార్యను చూచుకుంటున్నారు. యానాదిస్త్రీకి పుట్టిన బిడ్డలకు సాంఘికపరంగా (Social status)తో ఎస్.టి. రిజర్వేషన్ కల్పించవలెనని, యానాది కుల సేవాసంఘాలు, ఈలాంటి బిడ్డలకు, వారి తల్లికి, ప్రభుత్వంద్వారా న్యాయం జరిపించాలి.

యానాదులలో తరతరాలుగా వచ్చిన స్వభావదృష్ట్యా వారిలో నిర్వహణా సామర్థ్యం తక్కువ. ఇచ్చిన పనిని నచ్చిన పనిని చక్కగా చేయగలరు. గతంలో 25 సంవత్సరాల క్రితం నెల్లూరు తదితర పట్టణాల్లో ఎక్కువగా రిక్షాలుండేవి ఈ రిక్షాలను త్రొక్కేవారిలో 70%మంది యానాదులే. వారి స్వభావానికి ఆనాడు అది వారికి సరిపోయిన వృత్తి. మారుతున్న పరిస్థితులదృష్ట్యా నేడు రిక్షాలు అదృశ్యమయ్యాయి. ఆటోలు వచ్చాయి. ఆటోలను కొనడం, అద్దెకు తీసుకోవడంలో అవసరమైన చొరవ ఆర్థికవనరులు లేని కారణంగా నేడు ఆటో డ్రైవర్లలో తగిన సంఖ్యలో యానాదుల లేరు. అయితే యానాదులు ఆటో డ్రైవర్లగా, కారు డ్రైవర్లగా మెకానిక్‌లుగా తర్ఫీదు ఇస్తే చక్కగా పనిచేయగలరు. కనుక ఈ రంగంలో యానాదులకు ప్రత్యేక తర్ఫీదును ప్రోత్సాహాన్ని కల్పించాలి.

**గ్రామీణ యానాదులకు ఔషధ మొక్కలు, కూరగాయల పెంపకంలో సహకారం :**

గ్రామీణ యానాదులకు మగవారికి, మహిళలకు వారి ఇంటి చుట్టూ లభించే ఔషధ మొక్కలను గుర్తించడంలో వారికి మంచి నేర్పు ఉంది. కనుక చిన్న చిన్న కమతాలను యానాది కుటుంబాలకు అందజేసి ఆ భూములలో ఔషధ మొక్కలను, కూరగాయాలను పెంచుకోవడానికి అవసరమైన తర్ఫీదును రుణాలను అందజేయాలి. ఈ ఉత్పత్తులకు వరి వలె ఎక్కువనీరు అవసరముండదు. ఈ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవసరమైన మార్కెట్ సహకారాన్ని కూడా అందించవలసి ఉంటుంది.

**సెక్యూరిటీ రంగంలో :**

నేడు వివిధ పరిశ్రమలవద్ద ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయం వద్ద కాలనీల వద్ద సెక్యూరిటీ అవసరం ఎంతో ఏర్పడింది. తగిన తర్ఫీదును విశ్వాసాన్ని వారికి కల్గిస్తే సెక్యూరిటీ రంగంలో యానాదులు చక్కగా పనిచేయగలుగుతారు. దీనికి అవసరమగు తర్ఫీదు వ్యవస్థను ఇవ్వడం అవసరం.

**సామాజిక గౌరవం :**

షెడ్యూల్డుకులాల వలె యానాదులపట్ల అంటరానితనం లేదు. యానాదులు నమ్మకస్తులు. వారికి నచ్చితే ఎంత శ్రమించి అయినా నమ్మకంగా పనిచేస్తారు. కల్లాకపటం మోసం ఎరుగనివారు. నెల్లూరుజిల్లా రెడ్ల కుటుంబాలలో వంటింట్లో సైతం వెళ్ళి ఇంటిని శుభ్రం చేయడం వంట పని చేయడం అన్ని పనులను చేయడం మగవారు చేస్తుంటారు. అయినా యానాదుల అమాయకత్వం చొరవ లేకపోవడం కారణంగా వారి అభివృద్ధికి తగిన ప్రోత్సాహం లభించటంలేదు. ప్రశ్నించే స్వభావం లేని కారణంగా తక్కువ వేతనాలకు శ్రమను పిండుకోవడం అన్ని చోట్ల కనిపిస్తుంది. వారిలో విశ్వాసాన్ని నిర్మాణంచేస్తే కేవలం కూలీ పనులకు పరిమితం కావడం కాక ఇతర పనులలోకూడా వారు రాణించేటట్లు మిగిలిన ప్రజానీకం వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. స్వభావరీత్యా యానదులకు గల మెతకదనం ఆసరాగా వారిని హేళన చేయడం, దోపిడి చేయడం, పీడించడం మిగిలిన సమాజం మానుకుని వారిని సమానంగా గౌరవించడం నేటి అవసరం.

**యానాది మహిళ**

గతంలో యానాదులలో మగవారు కల్లు త్రాగడం వారి స్వభావంగా ఉండేది. కొన్ని పరిస్థితుల్లో కుటుంబం పరంగాతాగడం గతంలో ఉండేది. గ్రామ గ్రామాన ఆదాయంకొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సారాయి దుకాణాలు, బ్రాందీ దుకాణాలు నిర్వహింపజేస్తూ ప్రజలు త్రాగుడుకు అలవాటు చేసుకునే పరిస్థితులలో యానాదులలో మగవారు సైతం ఎక్కువమంది త్రాగుడువంటి దుర్వ్యసనాలకు నేడు గురవుతున్నారు. ఫలితంగా యానాది మహిళా గృహహింసక గురవుతున్నది. ఆర్థికంగా కుటుంబాలు చిన్నాభిన్నమౌతున్నాయి.

**ముందుకు వస్తున్న యానాది మహిళ :**

గతంతో పోలిస్తే యానాది బాలికల్లో అక్షరాస్యత పెరిగింది. అయినప్పటికీ 10వ తరగతి పూర్తయ్యి కాకముందే వివాహం చేయడం అనేకచోట్ల ఇప్పటికీ కొనసాగుతుంది. ఫలితం చిన్ననాటనే వారు తల్లులవుతున్నారు. పలితంగా పుట్టిన శిశువులు అనారోగ్యంతో బలహీనతలతో ఉంటున్నారు. మిగిలిన గ్రామీణ ఇతర కులాలకు చెందిన బాలికలతో పోలిస్తే 10వ తరగతి పైన చదివే యానాది బాలికల సంఖ్య తక్కువే. గిరిజన కాలనీలు సందర్శిస్తే గిరిజన మగవారికంటే గిరిజన మహిళలే చొరవగా ముందుకు వచ్చి తమ సమస్యలను చెపఞకోవడం గ్రామీణ అభివృద్ధిలో ముందుకు రావడం అనేక చోట్ల చూస్తున్నాం. యానాది మహిళల్లో కనబడుతున్న ఈ నాయకత్వ లక్షణాలను గుర్తించి వారికి అవసరమైన సహకారాన్ని తర్ఫీదు కలగజేస్తే యానాదుల అభివృద్ధికి యానాది మగవారికంటే యానాది మహిళలు ఎక్కువగా ముందుకు రాగల్గుతారు.

ప్రభుత్వం సాధారణవిద్యకు చాలా నిధులు కేటాయిస్తుంది. పథకాలు కొందరికే లాభిస్తున్నాయి. కాని వృత్తివిద్యలో కావలసినంత ప్రోత్సాహం లభించడంలేదు. ఉదాహరణకు ఒడ్డువెంట చేపలుపట్టుకనే యానాదులు – మిగిలిన మత్స్యకారులవలె లోపలికి పోలేరు. తెగిపోయిన వలలు కుట్టుకోలేరు.అందుకు తగిన శిక్షణ కావాలి. ఒక సమాజం వృత్తులలో నిలదొక్కుకోవడం – అభివృద్ధిలో మొదటిమెట్టు. ఉపాధి ఎక్కువగా దొరికి, యానాదులు తేలికగా నేర్చుకునే వృత్తులను ఎంపిక చేసుకోవాలి. అలాంటి వృత్తులను గుర్తించి వారికి తగిన తర్ఫీదును ఇవ్వాలి.

**విద్యావ్యాప్తి – కుటుంబ సలహా కేంద్రాలు:**

యానాదుల వివాహవ్యవస్థమీద జనంలో చిన్నచూపు ఉంది. కాని మారుమనువు వ్యవస్థ – అడవులు, బీళ్ళు, సముద్రంమీద ఆధారపడిన సంచార జాతులలో మొదటినుండి ఉంది. ఇప్పుడు నగరాలలోకూడా పెరుగుతుంది. కాబట్టి వారికి నీతులు చెప్పే బదులు కుటుంబ సలహాకేంద్రాలు నిర్వహించి, నచ్చజెప్పి సరియైన దారిలోకి, వచ్చేటట్టు ప్రోత్సహించాలి. బాలకార్మిక వ్యవస్థ తగ్గుముఖం పట్టాలన్నా, యుక్తవయసులో వివాహాలు జరగాలన్నా విద్యావ్యాప్తి చాలా అవసరం. కాబట్టి గ్రామస్థాయిలో కృషి జరిగినప్పుడే ఈ పరిస్థితుల్లో మార్పు వస్తుంది.

**మతమార్పిడి :**

యానాదుల్లోని పేదరికం, అమాయకత్వం ఆసరా తీసుకొని నేడు అనేక క్రైస్తవ సంస్థలు మతమార్పిడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. యానాదుల్లో మతమార్పిడి ఈ మధ్యకాలంలో విస్తరిస్తున్నది.

## గ్రామస్థాయిలో కార్యకర్త చేయదగిన/ చేయవలసిన పనులు

- ఒకటి రెండు యానాది కాలనీలను దత్తత తీసుకొని అక్కడి పరిస్థితులను గమనించడం వోటరు నమోదు - రేషన్ కార్డు- జాబ్ కార్డు - పెన్షన్లు అందేవారి/ అందవలసిన వారి జాబితా తయారు చేసుకోవడం. తగిన సమయంలో ధరఖాస్తు చేయించడం.
- పాఠశాలలు తెరిచేవేళలో - ఎక్కువగా వారిని చేర్పించడానికి కృషి చేయడం అపుడపుడు పాఠశాలలో, వసతి గృహాలకు వెళ్ళి పరిస్థితులు వాకబు చేయటం.
- యానాది కాలనీకి దాతల సహకారంతో ఆట వస్తువులు, రింగులు, స్కిప్పింగ్ తాళ్ళు, వాలీబాల్, కుట్టుమిషన్లు రెంచీలు, వడ్రంగి పనిముట్లు ఇటువంటి పరికరాలు సమకూర్చే ప్రయత్నంచేస్తే మంచిది. అలాగే హాస్టళ్ళు, స్కూళ్ళల్లో చిన్న చిన్న అవసరాలు రిపేర్లు, చేయించడం, చాలినన్ని కంచాలు, పాఠ్య పుస్తకాలు లేనిచోట్ల వాటిని సమకూర్చడం, పాత బట్టలు, సైకిళ్ళు, సామాన్లు సేకరించి కొద్ది పాటి రిపేరు చేయించి వాటిని కాలనీల్లో పంచిపెట్టడం వంటి చిన్న చిన్న పనులు ఎంతో ప్రభావం చూపుతాయి.
- వృత్తిపనిలో మేస్త్రీలు దొరికితే యానాది కాలనీల్లో చిన్న చిన్న శిక్షణ కార్యక్రమాలు ఒకటి- రెండు రోజులపాటు ఏర్పాటు చేయడం. వలలు కుట్టుకోవడం, ఇనుప, వడ్రంగి పనులు, ఎలక్ట్రికల్ పనులు, సైకిల్ రిపేరు వగైరా.
- కూలీ రేట్లు -బాల కార్మిక వ్యవస్థ - వివాహ సంబంధాలు- వలసలు నిరుద్యోగ యువత - దుర్వ్యసనాలు - వీటి పోకడలు గమనించడం చాతనైన సలహాలివ్వడం - వేరే దారిచూపించడం. ఈ వివరాలు రెండు నెలలకోసారి వ్రాతలో పెట్టడం కార్యకర్తల సమావేశంలో చర్చించడం.

# 9. యానాది ఐ.టి.డి.ఎ. కార్యకలాపాలు - పథకాలు

## యానాది సమగ్ర అభివృద్ధిసంస్థ (ఐటిడిఎ)

1. ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 58, 136, 60 మరియు ఐ.టి.డి.ఎ. మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారము నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం మరియు కడప జిల్లాలోని (4 మండలాలు మాత్రమే) గిరిజన (యానాది) కుటుంబముల వారికి వివిధ జీవనోపాధి సహాయతా పథకము అమలుచేయుటకుగాను నెల్లూరు పట్టణము నందు ఐ.టి.డి.ఏను ప్రధాన కార్యాలయముగా తేది 05-02-2002న స్థాపించుట జరిగినది. కాని, ఐ.టి.డి.ఏ. స్థాపించినప్పటినుండి ఐ.టి.డి.ఏ. పరిధిలోని నాలుగు జిల్లాల గిరిజన యానాది కుటుంబముల వారికి సంబంధించి విడుదలచేయుచున్న నిధులు ఆయా జిల్లాల గిరిజన సంక్షేమ కార్యాలయమునకు విడుదలచేయుచున్నారు. ఆ నిధులు ప్రాజెక్టు అధికారి వారికి విడుదలచేసి పథకములను వారి అజమాయిషీలో అమలు చేయవలసి ఉన్నది.

2. ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు పరిధిలోని చిత్తూరు, ప్రకాశం మరియు కడప జిల్లాలయందు భూమి అభివృద్ధి పథకము మరియు ఇతర యానాది కుటుంబముల వారికి అమలుకాబడుచున్న పథకములను పర్యవేక్షించుటకు ప్రతి జిల్లాలో ఒక సహాయ ప్రాజెక్టు అధికారి మరియు ఇద్దరు లోకల్ ప్రాజెక్టు మేనేజర్ల వారిని నియమించి, పర్యవేక్షించవలెను.

   మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకము ద్వారా గిరిజన యానాదులకు ముందస్తు చెల్లింపుల విషయమై కార్యాచరణ ప్రణాళిక 16 మండలాలలోని 370 గ్రామ పంచాయితీలో 22566 మంది గిరిజన యానాది కుటుంబాలవారిని గుర్తించి 1892 ఎస్ఎస్ఎస్-వై గ్రూపులుగా ఏర్పాటుచేసి వారికి 21230 జాబ్ కార్డులను మంజూరుచేయడమైనది.

## యానాది అభివృద్ధికి మరికొన్ని ప్రయత్నాలు

- నెల్లూరు జిల్లాలో 13,125 యానాది కుటుంబాల తెల్లకార్డులు అంత్యోదయ కార్డులుగా మార్చడం
- ప్రకాశం జిల్లా, కందుకూరు నియోజక వర్గంలో అధిక సంఖ్యలో గల యానాదులకు ప్రత్యేక ప్రణాళిక (2011-2012) అమలు చేశారు. కర్రేడు మండలం.
- చల్ల యానాదులకు వలలు, సైకిళ్ళు వగైరా పంపిణీ చేశారు.
- విక్రమసింహపు విశ్వవిద్యాలయంలో వచ్చే సంవత్సరం నుండి గిరిజన అధ్యయన కేంద్రాన్ని ప్రారంభించనున్నారు.
- శ్రీహరికోటలో 'షార్' ఒక యానాది సంక్షేమ కేంద్రం నిర్వహిస్తుంది.
- నెల్లూరు పట్టణంలోని కొత్తూరువద్ద యానాదులకు వృత్తివిద్య శిక్షణకోసం ఒక ఐ.టి.ఐ. కేంద్రం ప్రారంభం కానున్నది.
- వెంకటాచలంలో యానాది యువకులకు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభం కానున్నది.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

# గిరిజన సంక్షేమశాఖ

# సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (యానాదులు)

# శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం మరియు వై.ఎస్.ఆర్. కడప జిల్లాలలో నివసిస్తున్న యానాది గిరిజన తెగల సామాజిక ఆర్థికాభివృద్ధి కొరకు, నెల్లూరు కేంద్రంగా తేది: 5-02-2002న ఈ ఐ.టి.డి.ఏ ను ఏర్పాటుచేయుట జరిగినది.

**ఈ సంస్థ యొక్క ముఖ్య లక్షణాలు :**

1. గిరిజనులు సరియైన జీవన విధానాన్ని పొందుటకు మరియు జీవన స్థాయిని పెంపొందించే విధంగా వివిధ భూమి అభివృద్ధి, జీవనోపాధి పథకాలను అమలుచేయుట.
2. వివిధ పథకాలను చేపట్టుటతో పాటు, వాటికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానము, యాజమాన్య నిర్వహణ, ఆర్థిక సహాయమును అందించుట.
3. ఇతర అనుబంధ శాఖల నుండి మరియు జాతీయ చేయబడిన బ్యాంకుల నుండి ఋణమును మంజూరుచేసి ఈ సంస్థద్వారా సబ్సిడితో కలిపి గిరిజనుల ఆర్థిక స్థోమతను పెంపొందించుటకు అనేక పథకాలను అమలుచేసి తద్వారా గిరిజనాభివృద్ధికి కృషిచేయుట.
4. సంక్షేమ హాస్టల్స్ మరియు విద్యాలయాల ద్వారా ఉచితముగా పాఠశాల/ కళాశాల విద్యనందించుట.
5. గిరిజన ఉప - ప్రణాళిక విషయమై ప్రభుత్వం చట్టబద్ధత కల్పించినందున ప్రభుత్వం విడుదలచేసిన నిధులను గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయములు కల్పన విషయమై తగు చర్యలు చేపట్టబడుచున్నది.

**ఋణాల మంజూరు చేయుటకు అర్హతలు :**

- ధరఖాస్తుదారుల గిరిజన తెగలకు చెందినవారై ఉండవలయును.
- దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గిరిజన తెగలకు మరియు ఇప్పటివరకు లబ్ధిపొందని వారికి వివిధ పథకములకుగాను ఆర్థిక సహాయము, ఋణములు మంజూరు చేయడం జరుగును.
- ఏదైనా జీవనోపాధి సహాయతా పథకములను మంజూరుచేయుటకు యూనిట్ ధరలో 50శాతము లేక రూ.30,000/-లకు మించకుండా ఈ సంస్థద్వారా సబ్సిడిని విడుదల చేయబడును.
- కనీసం 5 ఎకరాల భూమి విస్తీర్ణం కల్గి, 3 లేక 4 గిరిజన వ్యవస్యాదారులు బోరుబావి యూనిట్ మంజూరుకొరకు ధరఖాస్తు చేసుకొనవచ్చును.
- బోరుబావులు కల్గిన గిరిజన రైతులకు వారి బోరుబావులకు విద్యుత్ సౌకర్యము కల్పించుటకు రూ.50,000/-లు విద్యుత్‌శాఖ వారి వాటాలతో రూ.30,000/- ఐ.టి.డి.ఏ ద్వారా సబ్సిడిని మంజూరు చేయబడును.
- ప్రతి సంవత్సరము ప్రభుత్వంచే ఆమోదింపబడిన వార్షిక ప్రణాళిక ప్రకారము బ్యాంకులకు లక్ష్యాలను ఏర్పాటుచేసి, కలెక్టరు గారి ఆమోదముతో ఋణాల పంపిణి
- కనీసం 5 ఎకరాల భూమి విస్తీర్ణం కల్గిన గిరిజన వ్యవసాయ రైతుల సాగుచేయని భూములలో డ్వామా వారి సమన్వయముతో ఉపాధి హామీ పథకము ఇందిర జలప్రభ క్రింద భూమి అభివృద్ధి పరచుట, వ్యవసాయ, ఉద్యాన పంటలకు తోడ్పాటు.
- మత్స్యశాఖ వారి సమన్వయముతో గిరిజనులను మత్స్యకార సహకార సంస్థలలో చేర్చి వారికి మత్స్యకార సహాయతా యూనిట్లను మంజూరుచేయుట.
- ఉద్యానవనశాఖ వారి సమన్వయముతో 50% సబ్సిడితో పనిముట్లు మంజూరు చేయబడును.

**పై స్కీములపై పూర్తి వివరములను తెలుసుకొనుటకు, ప్రాజెక్టు అధికారి వారిని గాని ఉధ్యానాధికారి మొబైల్ నెం. 9618002028, సహాయ ప్రాజెక్టు అధికారి మొబైల్ నె. 9618002027 వారిని గాని సంప్రదించగలరు.**

❖ ప్రభుత్వం రాజీవ్ యువకిరణాలు ద్వారా ప్రత్యేకంగా ఉచిత శిక్షణా తరగతులు మరియు తదనంతరము ఉపాధి అవకాశాలను కల్పించుట. దీనికొరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఎ/ఐ.కె.పి)ని ప్రత్యేక విభాగమును ఏర్పాటు చేయడమైనది.

**కోర్సుల మరియు ఇతర వివరముల కొరకు జె.డి.యం (జాబ్స్), డి.ఆర్.డి.ఏ, నెల్లూరు వారిని మొబైల్ నెం. 9704501012 నందు సంప్రదించగలరు.**

❖ నిరుద్యోగ గిరిజన యువతకు రాజీవ్ యువకిరణాల (రీమ్యాప్) వారి సమన్వయముతో క్రిష్ణాపట్నం పోర్టు వారి సౌజన్యంతో ఈ క్రింది వృత్తివిద్యా శిక్షణా కార్యక్రమాలు చేపట్టబడుచున్నవి.

| వ. నెం. | శిక్షణా కార్యక్రమము | శిక్షణా కాలపరిమితి | కనీస విద్యార్హతలు | స్టయిఫండ్ (నెలకు రూ.లలో) |
|---|---|---|---|---|
| 1. | సెక్యూరిటీ గార్డు | 3 నెలలు | 10వ తరగతి పాస్/ఫెయిల్ | 1500/- |
| 2. | డ్రైవింగ్‌నందు శిక్షణ | 30 రోజులు | ఎల్.ఎల్.ఆర్. లైసెన్సు కల్గి 8వ తరగతిపాస్ | 1500/- |
| 3. | వెల్డింగ్‌నందు శిక్షణ | 11 నెలలు | 8వ తరగతిపాస్ | 5000/- |

## శిక్షణ అనంతరం ఉద్యోగం కల్పించబడును

**పై స్కీములపై పూర్తి వివరములను తెలుసుకొనుటకు, ప్రాజెక్టు అధికారి వారిని గాని సీనియర్ సహాయకులు మొబైల్ నె.9618002024 గాని సంప్రదించగలరు.**

❖ ప్రభుత్వం గిరిజనులకు ఉచితముగా కేటాయించిన భూములు ఇతరులచే అన్యాక్రాంతము అయినట్లయితే సదరు వివరములను ఐ.టి.డి.ఏ కార్యాలయము నందు తగు పరిష్కార నిమిత్తం తెలియజేయవలెను.

**విద్యాభివృద్ధి పథకముల వివరములు :**

❖ జిల్లాలోని 18 బాలురు, 6 బాలికలు, 1 ఆశ్రమ పాఠశాలలో 2500 మంది విద్యార్థులకు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు అర్హత మేరకు వసతి కల్పించబడును.

❖ వసతి గృహములలో గల విద్యార్థులకు ఉచిత భోజనము, 4 జతల దుస్తులు, దుప్పట్లు/కార్పెట్లు అలంకార వస్తువులు ఉచితముగా ఇవ్వబడును.

❖ ప్రభుత్వం వారు డిసెంబరు 9 నుండి పెంచిన డైట్ చార్జీలను (3 నుండి 7వ తరగతి చదువు విద్యార్థులకు రూ.750/-ల చొప్పున మరియు 8 నుండి 10వ తరగతి చదువు విద్యార్థులకు 850/-లు) సంక్షేమ హాస్టళ్ళు మరియు గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనం ఏర్పాటు.

❖ ట్రంకు పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు కూడా ఉచితముగా పంపిణీ చేయబడును.

❖ వసతి గృహాల్లో ప్రభుత్వ ఆదేశాలమేరకు మెనునూ తయారేచేసి ప్రతి దినము మెను మేరకు ఉచిత భోజనము.

❖ జిల్లాలోని కళాశాలల్లో చదువుకున్న విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ.2.00 లక్షలు కల్గిన వారికి కళాశాల ఫీజులు మరియు మెస్ చార్జీల క్రింద ఉపకార వేతనములు చెల్లింపబడును.

❖ జిల్లాలోని ప్రతిభ కల్గిన గిరిజన విద్యార్థులను కార్పోరేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ కోర్సు నందు ప్రవేశము కల్పించుట.

❖ కులాంతర వివాహము చేసుకొన్న వారికి ప్రోత్సాహక బహుమతిని ప్రభుత్వ నియమనిబంధనల మేరకు (ప్రస్తుతము రూ. 50,000)లు మంజూరు చేయుట.

❖ మంచి పేరెన్నిక గల పాఠశాలలో 5 మరియు 8వ తరగతిలో ప్రవేశమును పొందుటకు తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ.18000/-లు మించకుండా వున్న వారు ధరఖాస్తు చేసుకొనవచ్చును.

❖ మెట్రిక్ అనంతర కోర్సులను (ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, పి.జి., మొదలైనవి) అభ్యసించుచున్న గిరిజన విద్యార్థినిలకు కళాశాల వసతి గృహమును నెల్లూరు పట్టణం నందు ప్రత్యేకముగా ఏర్పాటు చేయడమైంది.

**ఇతర వివరములకై జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి, నెల్లూరు వారిని మొబైల్ నెం. 9490957020, సహాయ గిరిజన సంక్షేమ అధికారి వారిని మొబైల్ నె. 9490957186 సంప్రదించగలరు.**

❖ జిల్లాలోని చిట్టేడు, సోమశిల గిరిజన బాలుర (యానాదులకు) ప్రత్యే అవకాశం కల్పించబడును) గురుకుల పాఠశాలలో 3వ తరగతి నుండి మరియు కొడవలూరు నందు 5వ తరగతిలోను, బాలికల పాఠశాల, గూడూరు నందు మిని గురుకులం పాఠశాలలో 1వ తరగతి నుండి ప్రవేశం కల్పించుటకు ప్రభుత్వ నియమ నిబంధన మేరకు రూ.60,000/-లోపు వార్షిక ఆదాయం కల్గిన వారు అర్హులు.

❖ అదే విధంగా చిట్టేడు బాలురు మరియు కొడవలూరు నందు బాలికలకు ఇంటర్మీడియట్ కోర్సునందు ప్రవేశము కొరకు గురుకుల కళాశాలను ఏర్పాటుచేయుట జరిగినది. నిబందనల మేరకు రూ.100లక్షల వార్షిక ఆదాయము కల్గిన వారు అర్హులు.

**ఇతర వివరములకై పర్యవేక్షకులు, గురుకులం సెల్ వారిని మొబైల్ నెం. 9618002025 సంప్రదించగలరు.**

**ఇతర వివరములకై అభివృద్ధి అధికారి, ఐ.టి.డి.ఏ నెల్లూరు వారిని మొబైల్ నెం. 9618002022, మేనేజరు మొబైల నెం. 9618002026 సంప్రదించగలరు.**

## జిల్లా, మండలం వారీగా యానాదుల ప్రస్తుత జనాభా

**ప్రాజెక్టు పరిధి :**

| జిల్లా | మండలాల సంఖ్య | విస్తీర్ణము (చ.మీ) | మొత్తం జనాభా | యనాది జనాభా 2001 | ఎస్.టి. జనాభా | | | % | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | యానాది (ప్రొజెక్టెడ్) | ఇతరులు | మొత్తం | ఎస్.టి. | యానాది |
| నెల్లూరు | 46 | 13076 | 2963557 | 213187 | 251677 | 34320 | 285997 | 9.65 | 88.00 |
| ప్రకాశం | 56 | 17626 | 3397448 | 61011 | 77990 | 73115 | 151145 | 4.45 | 51.60 |
| చిత్తూరు | 66 | 15152 | 4174064 | 81773 | 101610 | 57555 | 159165 | 3.81 | 63.84 |
| కడప | 51 | 15359 | 2882469 | 23570 | 29147 | 46739 | 75886 | 2.63 | 38.40 |
| మొత్తం | 219 | 61213 | 13417538 | 379541 | 460424 | 211729 | 672193 | 5.01 | 68.49 |

❖ వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, యం.పి.టి.సి. జడ్.పి.టి.సి.లుగా యానాదులు చాలామంది ఎన్నికౌతున్నారు. కాని అంతకంటె పై స్థాయిలోకి వారు ప్రవేశించడం లేదు. అందువల్ల జిల్లా పరిషత్‌లో, శాసన మండలిలో, కోఆప్టెడ్/ నామినేటెడ్ సభ్యులుగా వీరికి స్థానం కల్పించాలి.

# మండలం వారీగా నెల్లూరు జిల్లా యానాదుల

# - చల్లా యానాదుల జనాభా

| క్ర.సం. | మండలం | యానాదుల జనాభా | చల్లా యానాదుల జనాభా |
|---|---|---|---|
| 1. | కోవూరు | 10876 | 837 |
| 2. | విడవలూరు | 9247 | 2538 |
| 3. | బుచ్చిరెడ్డిపాలెం | 8498 | 2236 |
| 4. | అల్లూరు | 8210 | 2045 |
| 5. | వెంకటాచలం | 7143 | 237 |
| 6. | గూడూరు | 7116 | |
| 7. | కొడవలూరు | 7095 | 3039 |
| 8. | కోట | 6849 | 118 |
| 9. | ఇందుకూర్‌పేట | 6181 | 2010 |
| 10. | సూళ్ళూరుపేట | 5910 | |
| 11. | నాయుడుపేట | 5879 | 143 |
| 12. | చిల్లకూరు | 5676 | 106 |
| 13. | సైదాపురం | 5645 | 43 |
| 14. | రాపూరు | 5584 | 120 |
| 15. | కావలి | 5487 | 647 |
| 16. | నెల్లూరు | 5095 | |
| 17. | ముత్తుకూరు | 4889 | 771 |
| 18. | పొదలకూరు | 4806 | 131 |
| 19. | ఓజిలి | 4803 | 16 |
| 20. | సంగం | 4753 | 1229 |
| 21. | దక్కిలి | 4589 | 12 |
| 22. | మనుబోలు | 4561 | 182 |

| | | | |
|---|---|---|---|
| 23. | వాకాడు | 4269 | |
| 24. | జలదంకి | 4073 | 635 |
| 25. | వెంకటగిరి | 4070 | |
| 26. | కావలి | 3992 | 242 |
| 27. | డి.వి.సత్రం | 3862 | |
| 28. | ఆత్మకూరు | 3593 | 371 |
| 29. | బాలాయపల్లి | 3543 | 9 |
| 30. | చిట్టమూరు | 3506 | 47 |
| 31. | పెళ్లకూరు | 2953 | |
| 32. | బోగోలు | 2868 | 1071 |
| 33. | దగదర్తి | 2782 | 671 |
| 34. | తడ | 2756 | 12 |
| 35. | కలువాయ | 2705 | 132 |
| 36. | టి.పి.గూడూరు | 2585 | 589 |
| 37. | అనంత సాగరం | 2329 | 208 |
| 38. | చేజర్ల | 2033 | 137 |
| 39. | కలిగిరి | 1568 | 66 |
| 40. | గూడూరు | 1562 | 12 |
| 41. | వింజమూరు | 1478 | |
| 42. | మర్రిపాడు | 1401 | |
| 43. | ఎ.ఎస్.పేట | 1057 | 81 |
| 44. | కొండాపురం | 1034 | 208 |
| 45. | వి.కె.పాడు | 988 | |
| 46. | ఉదయగిరి | 846 | |
| 47. | ఎస్.ఆర్.పురం | 810 | |
| 48. | దుత్తలూరు | 501 | 2 |
| | **మొత్తం** | **202056** | |

## SEX WISE EDUCATIONAL LEVELS OF YANADIS IN ANDHRA PRADESH - 2001 CENSUS

| | Total | Male | Female |
|---|---|---|---|
| Total | 462,167 | 236,137 | 226,030 |
| Illiterates | 325,625 | 157,344 | 168,281 |
| literates | 136,542 | 78,793 | 57,749 |
| Literates without Educational level | 13,188 | 6,648 | 6,540 |
| Below Primary | 64,109 | 34,409 | 29,700 |
| Primary | 40,492 | 24,761 | 15,731 |
| Middle | 7,304 | 4,892 | 2,412 |
| Matric/ Secondary | 6,797 | 4,702 | 2,095 |
| Higher Secondary/ Intermediate/Pre-University/ Senior Secondary | 2,625 | 1,833 | 792 |
| Non technical diploma of certificate not equal to degree | 34 | 21 | 13 |
| Technical diploma or certificate not equal to degree | 512 | 435 | 77 |
| Graduate and above | 1,447 | 1,081 | 366 |

### 1) ప్రభుత్వ ప్రాథమిక (గిరిజన) పాఠశాలలు (జి. వి. వి. కె. పాఠశాలలు) :

| క్ర. సం | జిల్లా పేరు | సంవత్సరము | సంఖ్య | ప్రవేశము కల్పించబడిన విద్యార్థుల వివరములు | | |
|---|---|---|---|---|---|---|
| | | | | బాలురు | బాలికలు | మొత్తము |
| 1 | నెల్లూరు | 2011-12 | 20 | 294 | 282 | 576 |
| | | 2012-13 | | 320 | 280 | 600 |
| | | 2013-14 | | 351 | 321 | 672 |
| 2 | చిత్తూరు | 2011-12 | 8 | 105 | 90 | 195 |
| | | 2012-13 | | 110 | 94 | 204 |
| | | 2013-14 | | 125 | 96 | 221 |
| 3 | ప్రకాశం | 2011-12 | 22 | 520 | 398 | 918 |
| | | 2012-13 | | 458 | 436 | 894 |
| | | 2013-14 | | 475 | 428 | 903 |
| 4 | కడప | 2011-12 | 0 | ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు (గి.సం) లేవు | | |
| | | 2012-13 | | | | |
| | | 2013-14 | | | | |

### 2) ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు :

| క్ర. సం | జిల్లా పేరు | సంవత్సరము | పాఠశాలలు సంఖ్య | ప్రవేశము కల్పించబడిన సంఖ్య | | |
|---|---|---|---|---|---|---|
| | | | | బాలురు | బాలికలు | మొత్తము |
| 1 | నెల్లూరు | 2011-12 | 1 | - | 135 | 135 |
| | | 2012-13 | | - | 103 | 103 |
| | | 2013-14 | | - | 176 | 176 |
| 2 | చిత్తూరు | 2011-12 | 1 | 136 | - | 136 |
| | | 2012-13 | | 166 | - | 166 |
| | | 2013-14 | | 142 | - | 142 |
| 3 | ప్రకాశం | 2011-12 | 17 | 870 | 989 | 1859 |
| | | 2012-13 | | 969 | 1045 | 2014 |
| | | 2013-14 | | 983 | 1120 | 2103 |
| 4 | కడప | 2011-12 | 1 | 31 | 19 | 50 |
| | | 2012-13 | | 27 | 9 | 36 |
| | | 2013-14 | | 30 | 15 | 45 |

## 3) ప్రభుత్వ గిరిజన బాల బాలికల వసతి గృహాలు :

| క్ర. సం | జిల్లా పేరు | సంవత్సరము | వసతి గృహముల సంఖ్య | | ప్రవేశము కల్పించబడిన సంఖ్య | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | బాలురు | బాలికలు | బాలురు | బాలికలు | మొత్తము |
| 1 | నెల్లూరు | 2011-12 | 18 | 6 | 1319 | 677 | 1996 |
| | | 2012-13 | | | 1067 | 678 | 1735 |
| | | 2013-14 | | | 1368 | 666 | 2034 |
| 2 | చిత్తూరు | 2011-12 | 11 | 4 | 1094 | 368 | 1462 |
| | | 2012-13 | | | 1248 | 385 | 1633 |
| | | 2013-14 | | | 1179 | 391 | 1570 |
| 3 | ప్రకాశం | 2011-12 | 16 | 6 | 1675 | 624 | 2299 |
| | | 2012-13 | | | 1622 | 599 | 2221 |
| | | 2013-14 | | | 1575 | 615 | 2190 |
| 4 | కడప | 2011-12 | 8 | 2 | 818 | 421 | 1239 |
| | | 2012-13 | | | 641 | 310 | 951 |
| | | 2013-14 | | | 650 | 363 | 1013 |

## 4) విద్యాజ్యోతి - ఇన్వర్టర్ల పంపిణీ :

| జిల్లా | ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు | ప్రీ మెట్రిక్ వసతి గృహాలు | పోస్టు మెట్రిక్ వసతి గృహాలు | మొత్తము | ప్రతిపాదిత ఇన్వర్టర్లు | యూనిట్ విలువ (రూ.లక్షలలో) | మొత్తము విలువ (రూ.లక్షలలో) |
|---|---|---|---|---|---|---|---|
| నెల్లూరు | - | 24 | 1 | 25 | 25 | రూ.0.23 | 5.75 |
| చిత్తూరు | - | 15 | 3 | 18 | 18 | | 4.14 |
| కడప | - | 10 | 3 | 13 | 13 | | 2.99 |
| మొత్తం | | 49 | 7 | 56 | 56 | | 12.88 |

## 5) 2010-11, 2011-12 మరియు 2012-13 పదవ తరగతి పరీక్షా ఫలితములు :

| జిల్లా పేరు | మార్చి 11 | | | మార్చి 12 | | | మార్చి 13 | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | పరీక్షకు హాజరైన వారు | ఉత్తీర్ణత | ఉత్తీర్ణత శాతం | పరీక్షకు హాజరైన వారు | ఉత్తీర్ణత | ఉత్తీర్ణత శాతం | పరీక్షకు హాజరైన వారు | ఉత్తీర్ణత | ఉత్తీర్ణత శాతం |
| నెల్లూరు | 160 | 129 | 80.62 | 126 | 102 | 80.95 | 161 | 129 | 80.12 |
| చిత్తూరు | 224 | 197 | 87.94 | 211 | 192 | 91.00 | 203 | 193 | 95.07 |
| ప్రకాశం | 160 | 134 | 83.75 | 185 | 164 | 88.65 | 193 | 160 | 82.90 |
| కడప | 160 | 140 | 87.56 | 157 | 141 | 89.50 | 109 | 92 | 84.40 |

## 6) గిరిజన గురుకుల పాఠశాలలు :

| వ.నెం. | జిల్లా | పాఠశాలల సంఖ్య | సంవత్సరము | | |
|---|---|---|---|---|---|
| | | | 2011-12 | 2012-13 | 2013-14 |
| 1 | నెల్లూరు | 3 | 1455 | 1396 | 1492 |
| 2 | చిత్తూరు | 2 | 995 | 968 | 984 |
| 3 | కడప | 1 | 302 | 281 | 306 |
| మొత్తము | | 6 | 2752 | 2645 | 2782 |

## 7) గురుకుల పాఠశాలలో 2011 - 12 & 2012 -13 పదవ తరగతి ఫలితాలు :

| జిల్లా | గురుకుల పాఠశాలల సంఖ్య | మార్చి, 12 | | | మార్చి, 2013 | | |
|---|---|---|---|---|---|---|---|
| | | పరీక్షకు హాజరైన వారు | ఉత్తీర్ణత | ఉత్తీర్ణత శాతం | పరీక్షకు హాజరైన వారు | ఉత్తీర్ణత | ఉత్తీర్ణత శాతం |
| నెల్లూరు | 3 | 188 | 183 | 97.34 | 171 | 155 | 90.64 |
| చిత్తూరు | 2 | 147 | 144 | 97.96 | 160 | 158 | 98.75 |
| కడప | 1 | 27 | 26 | 96.30 | 33 | 32 | 96.96 |
| మొత్తం | 6 | 362 | 353 | 97.51 | 364 | 345 | 94.78 |

## 8) గురుకుల కళాశాలలో విద్యార్థుల నమోదు వివరములు :

| జిల్లా | కళాశాలలు సంఖ్య | కళాశాలలో చేరిన విద్యార్థుల సంఖ్య | | |
|---|---|---|---|---|
| | | 2011-12 | 2012-13 | 2013-14 |
| నెల్లూరు | 2 | 277 | 401 | 445 |
| చిత్తూరు | 1 | 120 | 124 | 126 |
| మొత్తం | 3 | 397 | 525 | 571 |

## 9) కళాశాలలో 2011-12, & 2012-13 సీనియర్ ఇంటర్ పరీక్షా ఫలితాలు :

| జిల్లా | కళాశాలల సంఖ్య | మార్చి, 12 | | | మార్చి, 2013 | | |
|---|---|---|---|---|---|---|---|
| | | పరీక్షకు హాజరైన వారు | ఉత్తీర్ణత | ఉత్తీర్ణత శాతం | పరీక్షకు హాజరైన వారు | ఉత్తీర్ణత | ఉత్తీర్ణత శాతం |
| నెల్లూరు | 2 | 90 | 76 | 84.44 | 155 | 153 | 98.71 |
| చిత్తూరు | 1 | 67 | 65 | 97.01 | 47 | 43 | 91.48 |
| మొత్తం | 3 | 157 | 141 | 89.80 | 202 | 196 | 97.02 |

**10) మిని గురుకులం :**

| జిల్లా | మిని గురుకులాల సంఖ్య | సంవత్సరం వారీగా చేరిన విద్యార్థుల సంఖ్య | | |
|---|---|---|---|---|
| | | 2011-12 | 2012-13 | 2013-14 |
| నెల్లూరు | 1 | 86 | 125 | 165 |
| కడప | 1 | 178 | 205 | 234 |
| మొత్తం | 2 | 264 | 330 | 399 |

**11) చిత్తూరు జిల్లాలోని కె. జి. బి. వి ల వివరములు :**

| పాఠశాల పేరు | సంవత్సరం వారీగా చేరిన విద్యార్థుల సంఖ్య | | |
|---|---|---|---|
| | 2011-12 | 2012-13 | 2013-14 |
| కలకడ | 200 | 200 | 200 |
| మొలకలచెరువు | 185 | 180 | 200 |
| శాంతిపురం | 190 | 200 | 200 |
| వైదుకూరు | 151 | 153 | 184 |
| మొత్తము | 726 | 733 | 784 |